


ఉప వేదాలు

ఆరోగ్యం

విష వైద్యము







సదాశివ సమారంభాం


గురు దక్షిణామూర్తి


గురు వేదవ్యాస మహర్షి


గురు శుక మహర్షి



గురు నారద మహర్షి


గురు వాల్మీకి మహర్షి


గురు శ్రీకృష్ణ

శంకరాచార్య మధ్యమాం


గురు దత్తాత్రేయ


గురు బాబాజీ


గురు గౌతమ బుద్ధ


గురు ఆదిశంకరాచార్య



గురు రామానుజాచార్యులు


గురు జ్ఞానేశ్వర్


గురు రవిదాస్


గురు కబీర్ దాస్


గురు చైతన్య మహా ప్రభువు



గురు నానక్


గురు రాఘవేంద్ర స్వామి


గురు వీరబ్రహ్మేంద్ర స్వామి


యోగి వేమన

అస్మదాచార్య పర్యంతాం


గురు త్రైలింగ స్వామి


గురు లాహిరి మహాశయ



గురు రామకృష్ణ పరమహంస, అమ్మ శారదాదేవి


గురు వివేకానంద



గురు సాయి బాబా


గురు అరవిందో


గురు రమణ మహర్షి


గురు యోగానంద


గురు భక్తివేదాంత ప్రభుపాద


గురు మళయాళస్వామి


గురు విద్యాప్రకాశానందగిరి


గురు చంద్రశేఖర పరమాచార్య

వందే గురుపరంపరాం..




నన్ను "నేను" తెలుసుకోవటానికి

నన్ను "నేను" మార్చుకోవటానికి

నన్ను "నేను" చేరుకోవటానికి

మరియు అత్యుత్తమ జీవన విధానానికి

కావలసిన భక్తి,జ్ఞాన,కర్మ,ధర్మ సమాచారం ఒకేచోట తెలుగులో ఉచితంగా!

సాధారణంగా వేదాంతం తెలుసుకోవాలనే కోరిక వుంటుంది, కాని గ్రంధాలు అందుబాటులో లేవు. ఇంకొకరి దగ్గర గ్రంధాలు వుంటాయి, కాని జిజ్ఞాసువులకి ఎక్కడ ఉన్నవో తెలియదు. అలాగే కొన్ని లైబ్రరీ లో కొన్ని రకాల పుస్తకాలు మాత్రమే లభ్యం అవుతున్నాయి, అంతేగాక విలువైన గ్రంధాలు సరైన సంరక్షణ లేక కనుమరుగైపోతున్నాయి, కనుక మన అందరి కోసం భారత ప్రభుత్వం పురాతన ఆధ్యాత్మిక గ్రంధాలను సంరక్షించే నిమిత్తం ఎంతో శ్రమతో కంప్యూటరీకరణ ద్వారా ఒక చోట చేర్చుతూ ఆన్ లైన్ చేయటం జరిగింది. ఇటువంటి విలువైన జ్ఞాన సంపదను మరింత సులభంగా అందుబాటులోకి తీసుకురావటానికి సాయి రామ్ సేవక బృందం ఉడతా భక్తి గా ఇప్పటివరకి దాదాపు **5000** పుస్తకాలను వివిధ వర్గాలుగా విభజించి PDF(eBOOK) రూపంలో ఆన్ లైన్ లో ఉచితంగా అందించటం జరిగింది. కనుక ప్రతి ఒక్కరు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు. ఇందుకు సహాయం అందించిన భారత ప్రభుత్వపు వెబ్ సైట్(డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా http://www.new.dli.ernet.in), ఆర్కైవ్ వెబ్ సైట్(https://archive.org), గూగుల్ వెబ్ సైట్(https://www.google.co.in), మైక్రోసాఫ్ట్ వెబ్ సైట్(http://www.microsoft.com) కు మేము ఋణపడివున్నాము.అలాగే ఇటువంటి బృహత్తర కార్యక్రమానికి పెద్ద మొత్తం లో గ్రంధాలను అందించిన తిరుమల తిరుపతి దేవస్థానమునకు కూడా మనం ఋణపడివున్నాము. సాయి రామ్ సేవక బృందం కోరుకొనేది ఒక్కటే, ప్రతి ఇల్లు ఆధ్యాత్మిక జ్ఞాన గ్రంధాలతో నిండిపోవాలన్నదే మా కోరిక.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in లేక http://www.dli.ernet.in
2) సాయి రామ్ వెబ్ సైట్: http://www.sairealattitudemanagement.org
3) సాయి రామ్ గూగుల్ సైట్: https://sites.google.com/site/sairealattitudemanagement
4) ఆర్కైవ్ వెబ్ సైట్: https://archive.org/details/SaiRealAttitudeManagement

ఈ జ్ఞాన యజ్ఞం పై గల సలహాలు,సూచనలకు సేవక బృందాన్ని సంప్రదించుటకు: sairealattitudemgt@gmail.com

సాయి రామ్ భక్తి,జ్ఞాన సమాచారం: https://www.facebook.com/SaiRealAttitudeManagement

సాయి రామ్ భక్తి,జ్ఞాన సంబంద వీడియోలు: https://www.youtube.com/user/sairealattitudemgt

ఈ జ్ఞాన యజ్ఞంలో ప్రతి ఒక్కరు పాల్గొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని,మీరు సంతృప్తులైతే మరొక సాధకునికి, జిజ్ఞాసువులకు మార్గం చూపించగలరని ఆశిస్తున్నాము. మీరు చదువుకోవటంలో ఏమైనా ఇబ్బంది కలిగితే సేవక బృందంను సంప్రదించగలరు. ఒకవేళ మా సేవలో ఏమైన పొరపాటు వస్తే మన్నించగలరు.

ఈ గ్రంధపు భారత ప్రభుత్వ డిజిటల్ లైబ్రరీ గుర్తింపు సంఖ్య: 9000000004586

గమనిక: భక్తి,జ్ఞాన ప్రచారార్థం **ఉచితంగా eBook** రూపంలో భారత ప్రభుత్వపు సహాయంతో ఇవ్వడం జరిగింది. ఈ గ్రంధముపై వ్యాపార,ముద్రణ హక్కులు రచయిత,పబ్లిషర్స్ కి గలవు, కనుక వారిని సంప్రదించగలరని మనవి చేసుకొంటున్నాము.

Sai**R**eal**A**ttitude**M**anagement(SAI RAM) - సాయి నిజ వ్యక్తిత్వ నిర్వహణ(సాయి రామ్)

* సర్వం శ్రీ సాయినాథ పాద సమర్పణమస్తు *

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in

Digital Library of India: In

www.new.dli.ernet.in

Digital Library of India

Hosted by: Indian Institute of Science, Bangalore in co-operation with
CMU, IIIT-H, NSF, ERNET and MCIT for the Govt. of India and 21 major participating centres.

Home | Vision | Mission | Goals | Benefits | Content Selection | Current Status | People | Funding | Copyright Policy | FAQ | RFP

Books Journals Newspapers Palm-Leaves (Manuscripts)

Title: Ramayanam
Author:
Year: to
Subject: Any Subject
Language: Telugu
Scanning Centre: Any Centre

Clear | Search

Presentations and Report
Statistics Report
Status Report
Feedback | Suggestions | Problems | Missing links or Books

Click here for PDF collection
DLI MIRROR at IUCAA Data Center PUNE

DLI

For the first time in history, the Digital Library of India is digitizing all the significant works of Mankind.

Click Here to know More about DLI New!

Books	Journals	Newspapers	Manuscripts
Rashtrapati Bhavan CMU-Books Sanskrit TTD,Tirupathi Kerala Sahitya Akademi	INSA	Times of India Indian Express The Hindu Deccan Herald Eenadu Vaartha	Tamil Heritage Foundation AnnaUniversity NEW!

Title Beginning with.

A B C D E F G H I J K L M N O P Q R S T U V W X Y Z

Author's Last Name

A B C D E F G H I J K L M N O P Q R S T U V W X Y Z

Year

1850-1900 | 1901-1910 | 1911-1920 | 1921-1930 | 1931-1940 | 1941-1950 | 1951-

Subject

Astrophysics | Biology | Chemistry | Education | Law | Mathematics | Mythology | Religion | For more subjects...

Language

Sanskrit | English | Bengali | Hindi | Kannada | Marathi | Tamil | Telugu | Urdu

అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్న్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖


మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

విషవైద్యము.

గ్రంథకర్త

భారతీతీర్థోపాధ్యాయ

ధవళేశ్వరపు సోమలింగాచార్యులుగారు



పబ్లిషర్సు

కొండపల్లి వీరవెంకయ్య అండ్ సన్సు

శ్రీ సత్యనారాయణ బుక్ డిపో

రాజమండ్రి

వెల రు 0—12—0

అవతారిక


విషకీటకాది స్థావర-జంగమ-కృత్రిమవిషంబుల సాధ్యాసాధ్యములం దెల్పు గ్రంథరాజము, నాంధ్రంబున లేమిం జేసి పూర్వులచే సాధింపంబడిన సంస్కృత భాషాగ్రంథములనుండి "విషవైద్యమను" గ్రంథమును సమకూర్చినాడను. ఇందు రోగపూరితంబులగు మానవ శరీరమునం దేసంబంధములగు విషపదార్థములు గర్భమునందు జీర్ణించియున్నవో, వాని వివరములను స్పష్టముగా దెల్పుటకీ గ్రంథము సాక్ష్యమీయగలదు. విషపదార్థములిందు బోధపరచుటచే ప్రతి గృహస్థునికిని మిక్కిలి యుపయుక్తమైనది. వైద్యుని సహాయ మపేక్షింపకయే యిందలి యోగంబుల నాచరించి ఆరోగ్య మహాభాగ్యము నందగలరని సంభావించుచున్నాడను.

రాజమహేంద్రవరము
దానవాయపేట
4-1-1935

ఇట్లు
బుధజన విధేయుడు
ధవళేశ్వరపు సోమలింగాచార్యులు

విషయసూచిక





ఓం

శ్రీవిరాట్పురుషాయనమః

విషవైద్యము

◀◀◀◀ ◆ ▶▶▶▶

1 మంగళాచరణము

శ్లో. వైద్యశాస్త్ర స్థపురుషో! విరాడ్రూప ప్రతిష్ఠితః
విశ్వ శ్రేయం విశ్వమూలాం । విశ్వకర్మమహాంభజే.

తా. వైద్యశాస్త్రప్రబోధకుండై యుండు పరమ పురుషుండును విరాట్రూపుండును సమస్తమును ప్రతిష్ఠించువాడును మరియు విశ్వమునకు శ్రేయము గూర్చువాడును విశ్వమునకు మూలమైనవాడును అగు విశ్వకర్మభగవానుని నేను నమస్కరించుచున్నాడను.

2 అవతారిక

గ్రంథ సంధాత నీయపూర్వ వైద్యశాస్త్రానుసారంబుగ "విష వైద్య"మను ప్రబంధముయొక్క నిర్విఘ్నపరిసమాప్తికై పై శ్లోకముచే నమస్కారాత్మకం బగు మంగళా చరణము గావించెదను.

3 ధ్యానము

శ్లో. సంపూర్ణచంద్రసదృశం పుండరీకవిలోచనం
ఆజానుబాహుద్వితయం కృష్ణసర్పనిభాలకం
కుండలాట్మలజైర్దంతై స్సర్వావయవశోభితం

శాంతం కృపాజలనిధి మక్రోధం శాస్త్రపారగం
దైవతానాం భిషక్ శ్రేష్ఠం వ్యాధిజాల విదారణం
ఔషధజ్ఞం హ్యనిమిషం భిషక్శాస్త్ర విశారదం
సర్వజ్ఞం జ్ఞానసంపన్నం ధ్యాయేద్ధన్వంతరిం సదా

తా:—వైద్యవిద్య నభ్యసించువారెల్లరును ముందుగా ధన్వంతరి స్తవమొనర్చి పరిశుద్ధమగు ఆసనంబున నాశీనుండై నిర్మలహృదయమున శాస్త్రమును శోధించి రోగియొక్క రోగరీతిని బాగుగా నష్టస్థాన పరీక్షలచే రోగమును గుర్తించి రోగియొక్క రోగనామమును నిర్ణయించి పథ్యాపథ్యముల రోగికిబోధించి శుభగ్రహ కూటమునందు ఔషధ సేవ మొనర్చునట్లు చేయుటయే వైద్య శ్రేష్ఠుని కర్తవ్యము.

శ్రీ వంశాభివర్ణనము

కవిజనాశ్రయంబగు పావన గౌతమీతీరంబునం గల శ్రీరాజరాజనరేంద్ర మహారాజన్యులచే పరిపాలితంబైన రాజమహేంద్రవర వాసులగు విశ్వకర్మ వంశోద్భవుండును, సువర్ణసగోత్రపవిత్రుండును ధవళేశ్వరపు వంశ సత్సంప్రదాయ వీరేశలింగ ద్వితీయ సుపుత్ర నాగమాంబాగర్భపవిత్ర భారతితీర్థోపాధ్యాయ బిరుదాంకిత సోమలింగాచార్య నామధేయుండనగు నేను ఇహపర సాధనంబగు ఆయుర్వేద విజ్ఞానంబును పెద్దలవలన గ్రహించి పూర్వోదాహృత శాస్త్రముల శోధించి ప్రత్యేకముగ "విషవైద్యశాస్త్ర" మను గ్రంథమును సమకూర్చి పెద్దలచే సంస్కరింపజేసినదై పరోపకారార్థమై విషప్రతి విషాదియోగ రహస్యంబులనెల్ల సేకరించి వెల్లడింప సమకట్టినాడను.

ఔ పచన గృహలక్షణం:

శ్లో. ప్రశస్త దిగ్దేశకృతం శుచిభాండం మహచ్ఛుచి
సజాలకం గవాక్షాఢ్యమాప్తవర్గ నిషేవితం

వితతంసుసృష్టసంసృష్టం సవితానం కృతార్చనం
పరీక్షితస్త్రీపురుషంభ వేచ్చాపిమహానసం.

తా. పాకమొనర్చుశాల గృహమున కాగ్నేయదిశయందు నిర్మించవలెను. అయ్యది విశాలమై పెక్కుగవాక్షములు గలదిగను చుట్టుప్రదేశములు దుష్టపదార్థములు లేకుండ నిర్మలప్రదేశముగ నుండునట్లుజూచి అగ్నిపూజాసంస్కార మొనరింపఁబడినదై శుచిర్భూతములగు వస్తుసముదాయములు పరీక్షింపబడిన స్త్రీపురుషులు గలిగి నివసింప వీలుండునట్లుండవలెను.

శ్లో. తత్రాధ్యక్షం నియుంజీత ప్రాయోవైద్యగుణాన్వితం
శుచయోదక్షిణా దక్షావినీతాః ప్రియదర్శనాః
సంవిభక్తాః సుమనసోనీచకేశనఖాః స్థిరాః
స్నాతాదృఢం సంయమనః కృతోష్ణీషాః సుసంయతాః
తస్యచాజ్ఞావిధేయాస్స్యుర్మాహానసాః పరికర్మిణః.

తా. వంటశాలను పరిపాలించువాఁడు వైద్యగుణాకరుండై యుండవలెను. అట్టి శాస్త్రముసందారి తేరినవారినే గృహాధికారి నియమించవలెను. వంటయింటియందు పనిచేయు సహకారులు శుచిర్భూతులుగను, నేర్పరులుగను, నీతివంతులుగను, అభిజాతీయులుగను, రూపరులుగను, మంచిమనస్సుగలవారుగను, ఎవరివిధులను వారు నెరవేర్చుకొను జ్ఞానముగలవారుగను, జుట్టు వ్రేళ్ళయందలి గోళ్ళు తీసివేయువారుగను, నిత్యస్నాతులగువారుగను, శుభ్రవస్త్రధారులుగను, దోషరహితులుగను సిద్ధముచేయబడిన పరికరములు గలవారలందరును వైద్యునికి వశవర్తులై యుండనగును. మరియు పక్వాపక్వభేదముల పాటించువారుగ నుండవలెను.

శ్లో. ఆహారస్థితయశ్చాపిభవంతి ప్రాణినోయతః
తస్మాన్మహానసేవైద్యః ప్రమాదరహితో భవేత్
మహానసికవోఢారః సౌపౌదనికపూపికాః.

తా. ప్రాణులన్నియు ఆహారమే జీవితాశయమగుటచే వైద్యుడు వంటయింట ముఖ్యముగ నుండవలెను. వంటయింటగల పచ్చళ్ళు మున్నగుపనులు చేయువారు, వంటకము చేయువారు వైద్యవిధుల ననుసరింపవలెను.

6 విషదానాధిష్ఠానములు

శ్లో. అన్నపానే దంతకాష్ఠే తదాభ్యంగేన లేఖనే
ఉత్సాదనేకషాయేచపరిషేకేను లేపనే
స్రక్షువస్త్రేషుశయ్యాసుకవచాభరణేషుచ
పాదుకా పాదపీఠేషుపృష్ఠేషు గజవాజినాం
విషజిష్టేషుచాన్యేషు నస్యధూమాంజనాదిషు
లక్షణానిప్రవక్ష్యామి చికిత్సామప్యనంతరం.

తా. అన్నమందు-పానీయములందు దంతధావన ద్రవములందు అభ్యంగన ద్రవములందు నాలుకగీచుకొను వస్తువులందు దువ్వెనలు-శరీరములందు-తలకుద్దుకొను పదార్థములందు. ముఖప్రక్షాళనము లందు-కషాయములందు శయ్యలందు, కవచములందు, ఆభరణము లందు పాదరక్షలందు, పాదపీఠకములందు, ఏనుగ, గుఱ్ఱము మున్నగు వీపులందలి జీనులందు, నస్యములందు పొగలందు, అంజనములందు విషము ప్రయోగించుటకు సర్హమైన స్థానములు, అట్టివాని లక్షణం బులనెరింగించి వాని చికిత్సలను వచించెదను.

7 విషాన్నకార్య చికిత్సాదికములు

శ్లో. మూర్ఛాం ఛర్ది మతిసార మాధ్మానం దాహవేపథూ
ఇంద్రియాణాంచ వైకృత్యం కుర్యాదామాశయంగతం
తత్రాశు మదనాలాబుబింబీకోశాతకీఫలైః
ఛర్దనంధ్యద్వసిద్భ్యామథవాతండులాంబునా,

తా. విషాన్నము ఆమాశయము పొందినయెడల మూర్ఛ, వాంతి అతిసారము, కడుపుబ్బు, కడుపులోమంట, వణుకు, ఇంద్రియములు వికృతిం జెందుట కలుగును. వెంటనే ములగకాయ, చేదుగల ఆనపకాయ, చేదుదొండకాయ, చేదుబీరకాయలలో నొకదానిని పెరుగునందుగాని, తరవాణియందుగాని, బియ్యపుకడుగునందుగాని నలియగొట్టిన కాయనందు కలిపి త్రాగించవలెను.

8 విషద్రవ్యాది లక్షణము

శ్లో. ద్రవద్రవ్యేషు సర్వేషు క్షీరమద్యోదకాదిషు
భవంతివివిధారాజ్యః ఫేనబుద్బుదజన్మచ
ఛాయాశ్చాత్రనదృశ్యంతే దృశ్యంతే యదివాపునః
భవంతియమలాఛిద్రా స్తన్వ్యోవావికృతా స్తథా.

తా. పాలు, మద్యము మున్నగువాని యందును విషము కలుపబడినయెడల అనేకరంగుల గీతలు, నురుగు, బుడగలు కలుగును. విషముతోకూడిన ద్రవపదార్థములందు నీడ కనుపడకుండు ఒకవేళ ఛాయకనుపడినను జంటగాగాని, రంధ్రముగాగాని, చిన్నదిగాగాని, వికృతాకారముగాగాని కనుపడును. ద్రవ్యపదార్థములందు కల్గువికారములను వాగ్భటాచార్యులిట్లు వచియించెను.

శ్లో. నీలారాజీరసేతామ్రమాక్షీరేదధిని దృశ్యతే
శ్యావాపీతాసితాతక్రేఘృతేపానీయసన్నిభాః
కాలోమద్యాంభసోఃక్షౌద్రేహరిత్తైలేరుణోపమా.

తా. మాంసరసమునందు విషముకలిసినయెడల నల్లనిచారలు కనుపించును. పాలయందెర్రని చారలును, పెరుగునందు శ్యామలవర్ణముగు జాడలును, మజ్జిగయందు నలుపు, పసుపురంగులుగల జాడలును నేతియం దాకుపచ్చనిజాడలును మద్యమందును, నీళ్ళయందును నల్లని

చారలును తేనెయందు దాకుపచ్చగను, నూనెయందు కొద్ది తెలుపు గల చారలును కలిగియుండును.

9 శాకసూపాదులయందు

శ్లో. శాకసూపాన్న మాంసాని క్లిన్నాని విరసానిచ
సద్యః పర్యుషితానీవ గంధహీనాని భవంతి చ
గంధవర్ణరసైః హీనాః సర్వే భక్ష్యాః ఫలానిచ
పక్వాన్యాశు విశీర్యంతే పాకమాయాంతి చ.

తా. కూరలు, పప్పు, అన్నము, మాంసములు విషమిశ్రితము లైనయెడల నీరుగ్రమ్మి రుచిలేక అప్పుడు చేసినవైనను వాడినట్లు చలివాసనగలవై యుండును. అన్ని పిండివంటలలో విషమిశ్రమము వలన వాసన, రంగు, రుచి లేనివై యుండును. పండినపండ్లలో విష ముండినచో నవి వెంటనే కుళ్ళినవానివలె విడిపోవును. పచ్చికాయ లందు విషమున్నచో పండ్లవలె పండిపోవును.

10 దంతకాష్ఠమందలి విషము

శ్లో. విశీర్యతే కూర్చకస్తు దంతకాష్ఠగతే విషే
జింహ్వాదంతోష్ఠమాంసానాం శ్వయథుశ్చోపజాయతే
అథాన్యధాతకీపుష్పః పథ్యాజంబూఫలాస్థిభిః
సక్షౌద్రైః ప్రచ్ఛితే శోఫే కర్తవ్యం ప్రతిసారణం
అథవాంకోల మూలాని త్వచః సప్తచ్ఛదస్య వా
శిరీషమాషకా వాపి సక్షౌద్రాః ప్రతిసారణం
జిహ్వానిర్లేఖ కవలాదంత కాష్ఠవదాదిశేత్.

తా. దంతకాష్ఠమందు విషమున్నచో కుంచె రాలిపోవును. జిహ్వాయందు, పండ్లయందు, చిగుళ్ళు, పెదవులు వాపుజెందును. దీని చికిత్సను వచియించెద. ఆరెపువ్వు, కరక్కాయ, నేరేడుగింజలు చూర్ణించి తేనెతో కలిపి వాపుగలచోట రుద్దిన హరించును. ముందు

వాపుచే శస్త్రముచే నాటులేసి, ఊకుగ వేరుగాని, వేజాకుల బాదము చెట్టు పట్టగాని, దిరిసెన చెక్కగాని, మినపఆకునుగాని నూరి తేనెలో కలిపి పూసిన తగ్గిపోవును. నాలుక గీచుకొన్న దానికి నిట్లే చేయ వలెను.

11 అభ్యంగనాదివిషమిశ్రితములు

శ్లో. పిచ్ఛిలో బహులోభ్యంగోవివర్ణో వావిషాన్వితః
స్ఫోటజన్మరుజాస్రావ త్వక్పాకః స్వేదనం జ్వరః
దరణం చాపిమాంసానామభ్యంగే విషసంయుతే
తత్రసీతాంబుసిక్తస్య కర్తవ్యమనలేపనం
చందనం తగరం కుష్ఠముసీరం వేణుపత్రికా
సోమవల్ల్యమృతా శ్వేతాపద్మం కాళీయకం త్వచం
కపిత్థరస మూత్రాభ్యాపానమే తచ్చయుజ్యతే.

తా. అభ్యంగన పదార్థతైలములందు విషముండినచో నవి చిక్కనై విస్తారమగు రంగు మారియుండును. అట్టివాని నుపయోగించుటచేత పొక్కులు, నొప్పి, రసికారుట, చర్మముపగులుట, చమట, జ్వరము, మాంసము ముక్కముక్కలుగ నూడుట మున్నగు దోషములు కలుగును. అట్టి స్థితియందు రోగిశరీరమును చల్లని నీటిచే గడగి చందనము, చంగల్వకోష్టు, వట్టివేళ్ళు, వేణుపత్రిక యను ఓషధి, సోమలత, తిప్పతీగ, తెల్లవస, తామరపువ్వు, అగరు మానిపసుపు బెరడును చూర్ణించి వెలగకాయలరసము, గోమూత్రముతో కలిపి త్రాగించుటయు, నదియే శరీరమునకు పూయుటయు జరిగించిన హరించును.

12 అనులేపన వికారములు

శ్లో. ఉత్సాదనే పరీషేకే కషాయే చానులేపనే
శయ్యావస్త్రతను త్రేషు జ్ఞేయమభ్యంగవత్ప్రైః
కేశశాతం శిరోదుఃఖం ఖేభ్యశ్చరుధిరాగమః

గ్రంథిజన్మోత్తమాంగేషు విషజుష్టేతు లేపనే
ప్రలేపాబహుళ స్తత్ర భావితాః కృష్ణమృత్తికాః
ఋష్యపిత్తఘృత శ్యామాపాలిన్దీ తండలీయకైః
గోమయస్వరసోవాపి హితోవామాలతీరసః
రసామూషీకపర్ణ్యావాధూమోవాగారసంభవః
శ్లో రోభ్యంగః శిరస్త్రాణం స్నానముష్ణీష మేవచ
ప్రజశ్చవిషసంస్పృష్టాః సాధ్యయేదను లేపయేత్.

తా. శరీరమునకు రుద్దుకొను పదార్థములందు స్నానము చేయు కషాయములందును పూసికొను చందనాదులందును ప్రక్కయందుపయోగించు వస్త్రములందును, చొక్కాలు, కవచములు, తొడుగుకొను దుస్తులు మున్నగువానియందు విషమున్నచో తల వెంట్రుకలు రాలుట తలనొప్పి, ఇంద్రియములనుండి రక్తము కారుట, తలయందు గ్రంథులు జనించుట, మున్నగు లక్షణములు కలుగును. వీనికి ఎలుగుబంటి చేదుకట్టు, నెయ్యి, ప్రియంగు తేగడ, చిర్రికూర రసములలో అనేకమార్లు భావనచేయబడిన నల్లనిమట్టిని పూయవలెను. ఆవుపేడ రసమునుగాని, మాలతీరసమునుగాని పూయవలెను, మరియు ఎలుకజెవియాకు రసముగాని, కరుధూపముగాని పూయనగును. తలకు అభ్యంగనము పాగా, తలగుడ్డలు, మాలికలు, విషపూరితములైనచో పైవానికివలెనే చికిత్స చేసికొనవలెను.

13 ముఖలేపనాది క్రియలు

శ్లో. ముఖలేపే ముఖశ్యావం యుక్తమభ్యంగ లక్షణైః
పద్మినీకంటక ప్రఖ్యైః కంటకైశ్చోపచీయతే
తత్ర క్షౌద్రఘృతం పానం ప్రలేపశ్చందనం ఘృతం
పయస్యామధుకం ఫంజీబంధుజీవం పున్నరవా.

తా. ముఖమున కుపయోగించు పదార్థములందు విషముండిన ముఖము నల్లనై అభ్యంగనమువలన గలిగెడు లక్షణములతో నుండి పద్మినీకంటకమను రోగమందలి ముండ్లువంటి మొటిమలు జనించును,

వీనికి చందనము, నెయ్యి, పాలతీగ యష్టిమధుకము, గంటుభారంగి, మంకెన, తెల్లగలిజేరు వీనిని పూయుచు, లోపలకు నెయ్యి, తేనె కలిపి పానము సేయవలెను.

14 గజాశ్వాదుల వికారములు

శ్లో. అస్వాస్థ్యం కుంజరాదీనాం లాలాస్రావోఽక్షి రక్తతా
స్ఫిక్పాయుమేఢ్ర ముష్కేషు యుక్తేషు స్ఫోటసంభవః
తత్రాభ్యంగవదేవేష్టా యాత్రా వాహనయోః క్రియా.

తా. ఏనుగు-గుఱ్ఱము మొదలగువాని వీపులకు విషమంటునేని చొంగకారుట, కండ్లెఱ్ఱబడుట, తుంట్లు, గుదము, శిశ్నము, భృమణ మును ఎక్కినవానికి పొక్కులు కల్గును. దానికి కాతునకును వాహన మునకును అభ్యంగనమునకువలెనే నివారోపచికిత్సలను జేయవలెను.

15 నస్యధూమవిషముల వికారములు

శ్లో. శోణితాగమనం ఖేభ్యః శిరోరుక్కఫసంస్రవః
నస్యధూమగతే లింగమింద్రియాణాంతు వైకృతం
తత్రతుదుగ్ధ వాదీనాంసర్పిః సాతివిషైఃశృతం
పానేనస్యే చ సశ్వేతం హితం సమదయంతికం.

తా. నస్యముచేయు పదార్థములందును ధూపపాన ద్రవ్యము లందును విషముకలిసిన ముక్కు నోరు మున్నగు ఇంద్రియములనుంచి రక్తముకారుట, తలనొప్పి, నోట కఫమూరుట, ఇంద్రియములువికృతిం జెందుటయు కల్గును. ఆవు మున్నగువాని పాలయందు అతివసవేసి కాచి చిలికి వెన్నదీసి కాచిన నెయ్యి త్రాగుటయు నస్యములకు మల్లె పేరు,వస, కల్కముతో సిద్ధము చేయబడిన నెయ్యి హితముగనుండును.

16 పుష్పవిషవికారములు

శ్లో. గంధహాని వివర్ణత్వం పుష్పాణాం మానతాభవేత్
జృంభితశ్చశిరో దుఃఖం వారిపూర్ణేచలోచనే

తత్రశాఖాప్పి దితం కర్మముఖా లేపేచయత్స్మృతం.

తా. పుష్పమాలను విషపూరితేషము లైనచో సువాసన లేకుం డుట, రంగు మారిపోవుట. వాడిపోవుట లిగియుండును. వానిని వాసన చూచినచో తలనొప్పి కండ్లనీరుగారుట సంభవించును. పై చికిత్సలనే వీనికిని ఉపయోగింపవగును

17 కర్ణతైల ప్రయోగ వికారములు

శ్లో. కర్ణతైలగతే శ్రోత్ర వైగుణ్యా శోధవేదనే
కర్ణస్రావశ్చ తత్రాశు కర్తవ్యం ప్రతిపూరణం
స్వరసోబహుపుత్రాయాః సఘృతః క్షౌద్రసాయుతః
సోమవల్కరసశ్చాపిసుశీతో హితి ఇష్యతే.

తా. విషముకలిపిన నూనె చెవియందుబోసిన శబ్దము వినబడ కుండుట వికృతిగా వినబడుట పోటు, సలుపు, రసికారుట జనించును. దానికి మంచినూనె చెవిలోపోసి వంచివేసి పిల్లితేగలగసమును నేతిని తేనెనుగలిపి పోసినను లేక చల్లని పెద్దగుమ్ముడు చెక్క రసముగాని చెవియందు పోసిన నివర్తించును.

18 అంజన విషవికారములు

శ్లో. అశ్రూపదేహోదాహశ్చ వేదనాదృష్టివిభ్రమః
అంజనే విషసంసృష్టేభవేదాంధ్యమథాపివా
తత్రసద్యోఘృతం పేయం తర్పణశ్చసమాగంధం
అంజనం మేషశృంగస్య నిర్యాసోవరుణస్యచ
ముష్కకశ్యాజకర్ణస్య ఫేనోగోపిత్తసంయుతః
కపిత్థమేషశృంగ్యాశ్చపుష్పం భల్లాతకస్యవా
ఏకైకంకారయేత్పుష్పం బంధూనాం కోరయోరపి.

తా. విషపూరితములగు అంజనము లుపయోగించుట వలన నీరుకారుట, పుసులు, మంటలు, పోట్లు, చూపుతిరుగుట, గ్రుడ్డి

తనము కలుగును. దానికి వెంటనే కాచెడు నేతిని సేవించుట. పిప్పలికషాయముచే విరేచనకర్మ చేయవలెను. పాడపత్రి ఆకురసము ఉలిమిడిచెక్క రసము, మొక్కపుచెక్కరసము, వేపిచెక్కరసము, సముద్రపునురుగు గోరోజనము కలిపి అంజనము చేయవలెను. వెలగ పాడపత్రి, జీడి, మంకెన, ఊడుగ వీనిలో దేని పూవులనైనను అంజనము వేయవలెను.

19 పాదుకా విషవికారములు

శ్లో. శోఫః స్రావస్తథాస్వాపః పాదయోః స్ఫోటజన్మచ
భవంతివిషజుష్టాభ్యాంపాదుకాభ్యామసంశయం
ఉపానత్పాదపీఠానిపాదుకావత్ప్రసాదయేత్
భూషణానిహతార్చీంషినవిభాంతియథాపురా
స్థానిస్థానానిహన్యుశ్చదాహపాకావదారణైః
పాదుకాభూషణేయుక్తమభ్యంగవిధిమాచరత్.

తా. పాదరక్షలు విషపూరితములయినచో కాళ్ళుపగులుట నీరుకారుట స్పర్శజ్ఞానము లేకుండుట కలుగును. నొప్పులు పాద పీఠములు విషతుల్యములైన నిట్టిగుణములుండును. అలంకారమునకు విషముపూసిన కాంతిహీనముగ నుండును. ధరించిన స్థానములందు మంట పుండ్లు, పగులుట కలుగును. వీనికన్నింటికిని అభ్యంగనపు చికిత్సలను చేయనగును.

20 దశవిధస్థావర విషములు

శ్లో. మూలంపత్రంఫలంపుష్పంత్వక్ క్షీరంసారవేవచ
నిర్యాసోధాతవశ్చైవకందశ్చదశమఃస్మృతః

తా. వ్రేళ్ళు, ఆకులు, పండ్లు, పువ్వులు, పట్టలు, పాలు, చేవ, జిగురు, ధాతువులు, దుంపలు, అని స్థావరవిషములు పదివిధంబులని తెలియవలెను.

శ్లో. తత్రకీతకాశ్వమారగుంజసుగంధగర్గరక, కర్ఘాట
విద్యుచ్ఛిఖావిజయానీత్యష్టోమూలవిషాణి

తా. యష్టిమధుకము, కరవీరము, గురివెంద, ఈశ్వరి, గర్గ రక్తము, ముంగ, విష్యచ్ఛిఖ, గంజాయి; వీనివ్రేళ్ళు విషముగ నుండును.

2. పత్రవిషములు

శ్లో. విషపత్రికాలంబావరదాయకకరంభ
మహాకరభాణిపంచపత్రవిషాణి.

తా. విషపత్రి, చేనువెనుక, తేను, ప్రేంఖణము, అందుగ. వీని ఆకులందు విషముండును.

22 విషఫలములు

శ్లో. కుముద్వతీ వేణు కాకరంభా మహారంభ కర్కోటక
రేణుక ఖద్యోతక చర్మరీ భగంధా సర్పఘాతి నందన
సారపాకాసీతి ద్వాదశ ఫలవిషాణి

తా. కుముద్వతి, కేణుము, ప్రేంఖణము, అందుగ, కర్కోటకము అనగా పాముపంటి కాయలుగల చెట్టు, రేణుక, ఖద్యోతకము, దేవదారు, ఇభగంధ, ఈశ్వరి, నందివృక్షము ఈ 12 చెట్లకాయలును విషతుల్యములు.

23 పుష్పవిషములు

"సూత్రము:—వేత్ర, కాదంబ, వల్లిజ, కరంభ, మహాకరంభాణి పంచపుష్పవిషాణి"

తా. పేము, అడవికడిమి, వాయువిడంగాలు, ప్రేంఖణము, అందుగ, వీనిపుష్పములును విషతుల్యములు.

24 త్వక్సార నిర్యాసవిషములు

సూత్రము:—అస్త్రపాచక, కర్తరీ, సౌరీయక, కరఘాట, కరంభనందన, వరాటకానిసప్తత్వక్సారనిర్యాసవిషాని.

తా. అస్త్రపాచకము, కర్తరి, సౌరీయకము, ముంగ ప్రేంఖణము, నందివృక్షము. వరాటకము, అను నీ 7 న్నా వీనిపట్ట, చేవ, జిగురు విషప్రాయములు.

25 క్షీరవిషములు

సూత్రము:—కుముదఘ్ని, స్నుహీజాలక్షీర్యాణి త్రీణిక్షీర విషాణి:—

తా. కుదఘ్నియనునదియు, చెముడు, జాలక్షీరి, యనునవి మూటిపాలును విషప్రాయములు.

26 ధాతవిషములు

సూ. ఫేనాశ్మభస్మహరితాలంచ ద్వేధాతువిషే.

తా. పాషాణము, హరితాళము, యీ రెండునుధాతు విషములు.

27 కందవిషములు

సూ. కాలకూటవత్సనాభసర్షపాలక కర్దమక వైరాటక ముస్తకశృంగివిషపుండరీక మూలకహాలాహాల మహావిషకర్కటకా నీతిత్రయోదశకంద విషాణి ఇత్యేవంపంచపంచాశత్ స్థావరవిషాణి భవంతి.

తా. కాలకూటము, వత్సనాభము, సర్షపము, పాలకము, కర్ధమకము, వైరాటము, ముస్తకము, శృంగివిషము ప్రపుండరీకము, మూలకము, హాలాహాలము, మహావిషము, కర్కటకము, అనికంద విషములు, 13 విధములైనవి. ఇటుల 55 స్థావరవిషములని తెలియ వలెను.

28 తంత్రాంతరములందు

శ్లో. సక్తుకోముస్తకః కార్దమదార్వీకసర్షపస్తథా
సైకతోవత్సనాభశ్చ శ్వేతశృంగీతథైవచ
కాలకూటస్తథా మేషశృంగీమర్కటకస్తథా
హాలాహాలశ్చ కర్కోట గ్రంధిర్హారిద్రకస్తథా
రక్తశృంగీ కేసరశ్చ యమదంష్ట్రాచసుందరి
కందజాష్టాదశైతాని ప్రాణప్రాణహరాణిహి
అత్యుష్టకం శేషజాద్దేశకంరసవాధకే
శస్త్రాన్యాద్యామధ్యవీర్యాః అస్త్యావహ్నిసమాయతః.

తా. సక్తుకము, ముస్తకము, కూర్మము, దార్వీకము, సర్షపకము, సైకతము, వత్సనాభము, శ్వేతశృంగి, కాలకూటము, మేషశృంగము, దర్దురకము, హాలాహలము, కర్కోటకము, గ్రంథికము, హారిద్రకము, రక్తశృంగి, కేసరము, యమదంష్ట్ర ఈ 18 కందవిషములున్నా ప్రాణులు ప్రాణములను విడుచును. ఇందులో 8 ఔషధముల యందును తక్కిన [illegible] మాత్రమే యుపయోగించును.

29 చండీశ్వరతంత్రమందు

శ్లో. ప్రోక్తముత్పలకందాభం ముక్తేష్వాంసక్తువద్భవేత్
సక్తుకంతద్విజానీయాన్నిక్షు వేగం మహోత్కటం
ప్రాహ్యవేగంచ రోగఘ్నం ముస్తకం ముస్తకాకృతి.
కూర్మాకృతి భవేత్కూర్మందార్వీకం హిమసన్నాకృతి
జ్వరహృత్సర్షపం రోగఘ్నం సర్షపాభికసాప్యేతం
స్థూలసూక్ష్మకణైర్యుక్తః శ్వేతపిత్తైర్విరోమకః
జ్వరాదిసర్వరోగఘ్నః కందః సైకతముచ్యతే.
యః కందో గోస్తనాకారో నదీర్ఘోంగులి పంచకాన్
నస్థూలో గోస్తనాదూర్ధ్వం ద్విమిథో వత్సనాభకః
ఆశుకారీలఘుశ్చైవ శుక్లః కృష్ణోన్యధాభవేత్
గోశృంగవద్ద్విధాశృంగీ శ్వేతః శ్యామ్బహిరంతరే
మేషశృంగాకృతిః కందః మేషశృంగీతికీర్తితా,
మండూకాకృతికందస్తు దర్దురాఖ్యః ప్రకీర్తితః
తేజసాయస్యదహ్యంతే సమీపస్థామహీరుహాః
గోస్తనాభైర్గుచ్ఛఫలైః స్తాలపత్రసముచ్ఛదైః
అంతర్నీలోబహిః శ్వేతో కందో హాలాహలాభిధః
కర్కటకర్పవత్కటినోంతర్మృదుః కర్కటః కందః
కృష్ణోమూలాగ్రయోర్వృత్తా గ్రంథికంచుకసంయుతః

స్నిగ్ధః రోష్వీతసారః హారిద్రవిషఉచ్యతే
యస్తుగోశృంగకేబద్ధః నాసారం(ధాత్స)వేదసృక్
లఘుశ్చగోస్తనాకారః శృగీవిషఉహృతః
శుష్కార్ద్రికకందాభః సకింజల్కస్తథైవచ
సరమాదంష్ట్రవన్మధ్యేయుతో సాయమదంష్ట్రకః.

తా. 1 సక్తుకము, కలువదుంపవలెనుండి మారిన సత్తుపిండి వలె నుండును. ఇది బహుతీవ్రమైనది. 2 ముస్తకము తుంగదుంపల వలె నుండును, కొద్దివేగముగలది. 3 కూర్మము, తాబేటిరూపము వలె నుండును. 4 దార్వీకము, త్రాచుపాము పడగవంటిదుంప. 5 సర్షపము, పైనపీచు ఆవాలవంటి పిలకలుకలిగియుండును. 6 సైకతము తెలుపు, పచ్చన అగు చిన్న పెద్ద పిలకలు కలిగియుండును. ఇవి జ్వరమును హరింపజేయును. 7 వత్సనాభము ఆవువంటి ఆకృతి కలిగి 5 అంగుళములు మించని పొడవుకలిగి లావులేక ఎరుపు, నలుపు రంగులు కలిగియుండును. దీనిని సర్వౌషధములం దుపయోగింపవలెను. 8 శ్వేతశృంగి ఆవుకొమ్ముమాదిరి రెండు పలవలుకలిగి తెలుపుగనుండును. 9 కాలకూటము, నల్లనిదుంప యొకటి తెల్లనిది వేరొకజాతిగలది. వాసనచూచినంతనే వికారము మృతినిగూడ కలిగించును. ఇది అహిచ్ఛత్రదేశమందు గలుగును. 10 మేషశృంగి, మేకకొమ్మువలెనుండును. 11 దుర్దురము కప్పను పోలియుండును 12 హాలాహలము తాటిఆకులవంటిఆకులు గుత్తులుగను ఆవుచంటివలె రూపముగల కాయలుగలవిగా తనసమీపమున యేచెట్టును బ్రతుకనివ్వనిదైయుండును. దీనిపైన తెల్లగను లోపల నల్లగను గల దుంపయుండును. 13 కర్కటము పీతబొరుసువంటి కఠినమైన పెచ్చుగలిగియుండును. 14 హారిద్రము నునుపైన కణుపులుగలిగి లోపల పచ్చదనముగ నుండును. 15 శృంగకము తేలికగా ఆవుకొమ్ముకు కట్టిన ముక్కునుండి రక్తముస్రవించును. 16 గ్రంథికము నల్లనై కంతులు

కుబుసము చివర మొకట గుండ్రముగనుండును. 17 కేసరము ఎండిన అల్లపుకొమ్ముకొనవలెనుండి కేసరములు కలిగియుండును. 18-యమ దంష్ట్రము-మక్కపక్కవాటి కోరాగము కర్రకల మంపగానుండును.

శ్లో. చత్వారివత్సనాభానిముస్తకేద్వేప్రకీర్తితే
షట్చైవసర్షపాన్యాహుఃశేషాన్యైకైకమేవతు.

తా. వత్సనాభవిషము నాల్గువిధములు. ముస్తకవిషము రెండు విధములు. సర్షవిషము ఆరువిధములు, మిగిలినవిషములు ఒక్కొక్క విధముగనే యుండును.

30 మూలాదివిషభక్షణగుణాని

శ్లో. ఉద్వేష్టనంమూలావిషైఃప్రలాపోమోహఏవచ
జృంభాంగోద్వేష్టనశ్వాసాజ్ఞేయాః పత్రవిషేణతు
ముష్కశోఫఃఫలవిషైర్దాహోన్నద్వేషఏవచ
భవేత్పుష్పవిషైఃచర్ది రాధ్మానంమోహఏవచ
త్వక్సారనిర్యాసవిషైరుపయుక్తైర్భవంతిహి
అస్యదౌర్గంధ్యపారుష్యశిరోరుక్కఫసంస్రవాః
ఫేనాగమఃక్షీరవిషే డేఖవిధోజీహ్వాజిహ్వాతా
హృత్పీడనంధాతవిషైర్మూర్ఛా దాహశ్చతాలుని
ప్రాయేణ కాలఘాతీనివిషాణ్యేతానినిర్దిశేత్
కందజానితుతీక్ష్ణానివెషాంవక్ష్యామివిస్తరం.

తా. మూల విషముతినిన చుట్టుకొనిపోవుట, ప్రలాపము, మోహము జనించును. పత్రవిషభక్షణవలన ఒడలు విరచుకొని పోవుట. ఆవులింతలు, శరీరము ముడుచుకొనుట, శ్వాసయు కలుగును, ఫలవిషముచే వృషణములు వాచుట, తాపము, అన్నద్వేషము జనించును. పుష్పవిషమువలన వాంతులు, కడుపుబ్బులు, మోహమున్నూ కలుగును. త్వక్సార, నిర్యాస విషాదులవలన

నోటియందు దుర్గంధము కలుగుట, తలనొప్పి, నోట కఫమూరుట కల్గును. స్త్రీవిషమువలన నోటనుండి నురుగు వచ్చుట, విరేచనములు, నాలుక కొంకుబోవుట జనించును. ధాతువిషమువలన గుండెలోపీడ, మూర్ఛ, జవడలు మొదలగునవి కల్గును. సామాన్యముగ మూలాది విషములు కొన్నిదినములు గడచినపిమ్మట మనుష్యుని చంపును. కందవిషములు తీక్ష్ణవీర్యములు గలవగుటచే అతిశీఘ్రముగ చంపివేయును. వానిలక్షణములు వచించుచున్నాడను.

61 కందవిషకార్యములు

శ్లో. స్పర్శాజ్ఞానం కాలకూటే వేపథుః స్తంభ ఏవ చ
గ్రీవాస్తంభో వత్సనాభే పీతవిణ్మూత్రనేత్రతా
సర్షపే వాతవైగుణ్యానాహౌ గ్రంథిజన్మ చ
గ్రీవాదౌర్బల్యవాక్సంగౌ పాలక్యానుమతౌ విదుః
ప్రసేకః కర్దమాఖ్యేన విడ్భేదో నేత్రపీతతా
వైరాటకేనాంగదుఃఖం శిరోరోగశ్చ జాయతే
గాత్రస్తంభో వేపథుశ్చ జాయతే ముస్తకేన తు
శృంగీవిషేణాంగసాదదాహోదరవివృద్ధయః
పుండరీకేణ రక్తత్వమక్ష్ణోర్వృద్ధిస్తథోదరే
వైవర్ణ్యం మూలకైః ఛర్దిర్హిక్కాశోఫప్రమూఢతాః,
చిరేణోచ్ఛ్వసితి శ్యావో నరః హాలాహలేన వై
మహావిషేణ హృదయే గ్రంథిశూలోద్గమౌ భృశం
కర్కటేనోత్పతత్యూర్ధ్వం హసన్దశత్యపి
కందజాన్యుగ్రవీర్యాణి ప్రయుక్తాని త్రయోదశ.

తా. కాలకూటవిషము తినిన స్పర్శజ్ఞానము లేకుండుట, వణుకుట, శరీరము బిగియుటకల్గును. వత్సనాభము తినిన మెడబిగియుట మూత్రము పచ్చగాబోయుట, నేత్రములు కలుగుట కల్గును. సర్షవిష

ముతిన్న వాతము హెచ్చుటయు, గ్రంథులు బయలు దేరును. పాలకవిషము తిన్న కంఠము వాచిపోవును, మాటరాకుండుట కల్గును. కర్దమకవిషము తినిన నోట సొంగ కారుట, విరోచనములగుట, కండ్లు పచ్చబారుట కల్గును. వైరాటకమను విషముతినిన ఒడలు, శిరోరోగము కల్గును. ముస్తకవిషము తినిన ఒడలు బిగియుట, వణుకుగల్గును. శృంగివిషము తినిన ఒడలు బలహీనమగుట, తాపము, కడుపుబ్బు కల్గును. మూలకవిషము తినిన శరీరము రంగుమారుట, వాంతి, ఎక్కిళ్ళు, వాపు మూర్ఛలును కల్గును. పుండరీకవిషము తినిన కండ్లెర్రబడుట, కడుపుబ్బుట, హాలాహలము తినిన మనుష్యుడు నల్లనిశరీరముకలిగి చిరకాలము వరకు శ్వాసవిడుచుచుండును. మహావిషము తినిన హృదయమునకు గ్రంథి పుట్టుటయు శూలయు కల్గును. కర్కటకవిషమువలన పండ్లుకొరుకుచు నవ్వుచు ఎగిరిపడుచుండును. ఈ 13 విషములును ఉగ్రవీర్యములగు కందవిషములు ప్రయోగించిన పైన చెప్పబడిన గుణములు కల్గును.

32 విషసామాన్యగుణములు

శ్లో. సర్వాణికటుశస్త్రజ్ఞైః యాన్యేతాని దశభిర్గుణైః
రూక్షముష్ణంతథాతీక్ష్ణంసూక్ష్మమాశువ్యవాయిచ
వికాశివిశదంచైవలఘ్వపాకిచతత్స్మృతం
తద్రౌక్ష్యాత్కోపయేద్వాయుమౌష్ణ్యాత్పిత్తంసశోణితం
మానసంమోహయేత్తైక్ష్ణ్యాదంగబంధాన్ఛినత్యపి
శరీరావయవాన్సౌక్ష్మ్యాత్ప్రవిశేద్వికరోతిచ
ఆశుత్వాదాశుతద్ధంతివ్యవాయాత్ప్రకృతింభజేత్
క్షపయేచ్చవికాశిత్వాద్దోషాన్ధాతూన్మలానపి
వైశద్యాదతిరిచ్యేతదుశ్చికిత్స్యశ్చలాఘవాత్
దుర్జయశ్చావిపాకిత్వాత్ స్మాత్క్లేశయతేచిరం

స్థావరంజంగమంయచ్చ కృత్రిమంచాపియద్విషం
సద్యోవ్యాపాదయే త్తత్తుజ్ఞేయం దశగుణాన్వితం.

తా. సర్వవిషములు రూక్షము, ఉష్ణము, తీక్ష్ణము, సూక్ష్మము, ఆశుకారి, వ్యవాయి, వికాసి, విశదము, లఘువు, అపాకి అను పది గుణములు కలవిగనుండును. రూక్షము ఆరుచుట, ఉష్ణం, వేడినికలిగించుట, తీక్ష్ణం, ఆవాలు, మిరియములువలె ఘాటుకల్గియుండుట, సూక్ష్మం. సూక్ష్మస్రోతస్సులందు ప్రవేశించుట, ఆశు, శీఘ్రమే కొట్టుట, వ్యావాయి, మంఘుశరీరమంతటను వ్యాపించిన తరువాత జీర్ణమగుట వికాసి, వ్యాపించుచుండగానే సంధిబంధములను వదుల్చుట విశదం, చిక్కదనము జిగురు లేనిది, లఘు, తేలికగనుండునది, అపాకి, జఠరాగ్నివలన, జీర్ణము కాకుండుట, విషము రూక్షతవలన వాతమును, తీక్ష్ణమగుటవలన పిత్తమును, రక్తమును. ప్రకోపింపజేయును, తీక్ష్ణతవలనమనస్సును మోహయుక్తంచేసి సంబంధములను భేదించును. సూక్ష్మతవలన, శరీరావయవముల సూక్ష్మభాగములందు ప్రవేశించి వికృతిని కలిగించును. ఆశుకారితవలన శీఘ్రమే చంపును, వ్యవాయుత వలన శరీరమంతటను వ్యాపించును. వికాశియగుటవలన దోషములను ధాతువును, మలములను, క్షీణింపజేయును. వైశద్యతవలన నిలుకడలేకయుండును. లఘుత్వమువలన, మనస్సునపొంది చికిత్సకుసాధ్యము కాకుండును. అవిపాకతవలన జీర్ణముగాక చాలకాలము బాధపెట్టును స్థావరవిషమైనను, జంగమవిషమైనను కృత్రిమవిషమైనను ఈపదిగుణములతోకూడియుండునని తెలియవలెను.

౩౬ దూషీవిషలక్షణము

శ్లో. యత్స్థావరంజంగమకృత్రిమంవాదేహా
దశేషంయదనిర్గతంతత్
జీర్ణంవిషఘ్నౌషధిభిర్హ్వతంవా

దావాగ్నివాతాతపశోషితంవా
స్వభావతోవాగుణవిప్రహీనం
విషంహిదూషీవిషతాముపైతి.

తా. స్థావరవిషముగాని జంగమవిషముగాని కృత్రిమవిషముగాని దేహమునుంచి నిశ్శేషముగా వెడలక నిలువయుండినను పాతగిల్లినను విషహారౌషధములచే బలహీనముచేయబడినను దావాగ్నిచేతగాని గాలిచేగాని, ఎండచేగాని, ఆర్పివేయబడినను, స్వభావముచేత గుణహీనమైనను అట్టివిషము దూషీవిషమగును.

౮౪ దూషీవిషకార్యము

శ్లో. వీర్యాల్పభావాన్ననిపాతయేత్తత్కఫా
వృతవర్షగణానుబంధితేనార్దితోభిన్న
పురీషవర్ణోవిగంధవైరస్యముఖఃపిపాసీ
మూర్ఛన్వమన్గద్గదవాగ్విషణ్ణోభవేచ్ఛ
దూష్యోదరలింగజుష్టః ఆమాశయ
స్థేకఫవాతరోగీ, పక్వాశయస్థేనిలపిత్తరోగీ
భవేన్నరఃధ్వస్తశిరోరుహాంగం విలూన
పక్షస్తుయథావిహంగః స్థితంరసా
ద్విష్వథవాయథోక్తాన్కరోతిధాతుప్రభవా
న్వికారాన్ కోపంచశీతానిలదుర్దినేషుయాత్యాశు
పూర్వంశ్రుణు తత్రరూపంచ ద్రాగురుత్వంచ.
విజృంభణంచవిశ్లేషహర్షావథవాంగమర్దః
తతఃకరోత్యన్నమదావిపాకావరోచకం
మండలకోఠమోహాన్ధాతుక్షయంపాదక
రాస్యశోఫం దకోదరంఛర్దిమథాతిసారం
వైవర్ణ్యమూర్ఛా విషమజ్వరాన్వాకుర్యా
త్ప్రవృద్ధాం ప్రబలాం తృష్ణాంవాఉన్మాద

మనస్యజన యో త్రిణ్యాస్యా నా [illegible] స్త్రీ కృష్ణ
వేచ్ఛశుక్ర నాస్యష్టనా [illegible] దేచ్ఛకష్టం
తాంస్తాన్వికా [illegible] ప్రకారాన్.

తా. దూషివిషము [illegible] గలుగుటచే మరణము వెంటనే కలిగి [illegible] పవడి సంవత్సరములకొలది కోష్ఠమందల్లనే యుండును [illegible] చాదుపవు నాడువిరేచనములు వెడలుచు శరీరపు [illegible] గుమారి, [illegible], [illegible] కలనోరుసు, దప్పియుగలిగి మూర్ఛనొందుచు [illegible] లిగి [illegible] స్వరముగలిగిఉత్సాహము లేక ఉదరరోగముతో నుండును. దూషీవిషము [illegible] శయమునం దున్నప్పుడు కఫవాతరోగములు [illegible] పక్వాశయమునం దున్నప్పుడు వాతపిత్తరోగములు [illegible], [illegible] లు బలహీనమగు అవయవములు [illegible] చీన [illegible] చుండును. దూషీవిషము రసాది ధాతువుల పొందినప్పుడు వ్యాధి సముద్దేశమునందు చెప్పినటుల ఆయాధాతు ప్రకోప [illegible] గలిగించును. దూషీవిషము చలిగాలి ముసురు-గలదినములలో ప్రకోపించుచు [illegible] సమయము లందు అతి నిద్ర-ఒడలు విరుపు, ఆవులింతలు, [illegible] ల కదల్చ లేక పోవుటగగుర్పాటు, ఒడలనొప్పులు, [illegible] లు కలుగును. పిమ్మట అన్నముతిన్న [illegible], [illegible], అరుచి, మచ్చలు, దద్దుర్లు, మోహము, ధాతుక్షయము, పాదములు, చేతులు, ముఖము వాచుట, జలోదరము, వాంతులు, ఉన్మాదము, ఉబ్బు. శుక్లపక్షక్షయము, వత్తిమాట, కుష్టు వీనిని విషము యొక్క భేదము ననుసరించి కలిగించును.

లేక స్థావర విషవేగముల వివరము.

శ్లో. స్థావరసాదయుక్తస్య వేగేతు ప్రథమన్నృణాం
శ్యావాజివ్హాభవే త్తిష్ఠా మూర్ఛా శ్వాసశ్చజాయతే
ద్వితీయే వేపథుః స్వేదో దాహః కంఠూరుజస్తథా
విషమామాశయప్రాప్తం కురుతే హృదివేదనాం

తాలుశోషం స్మృతిమోహో హాంగా మామాశయో భృశం
దుర్వర్ణే హరితే ... జాయతే చాస్యలోచనే
పక్వాశయగతే ... శోథం ... హిక్కాకాసాంత్రకూజనం
చతుర్థేజాయతే వేగే ... శిరసో గౌరవం
కఫప్రసేకో వైవర్ణ్యం ... పర్వభేదస్తు పంచమే
సర్వదోషప్రకోపశ్చ ... వేదనా
షష్ఠే ప్రజ్ఞాప్రణాశశ్చ ... త్తే
స్కంధపృష్ఠకటీభంగః ... సప్తమే.

తా. స్థావరవిషము తినిన మనుష్యులకు ప్రథమవేగమందు నాలుక నల్లనై నుగత, మూర్ఛ శ్వాస కలుగును. రెండవవేగమందు వణుకు, చమట, తాపము, శరీరమునందు నొప్పులు కలుగును. మూడవవేగమందు విషము ఆమాశయమును పొందును. అపుడు గుండెలో వేదనము, కంఠము నెండిపోవుట, ఆమాశయమునందు శూల కండ్లు వివర్ణమునుజెంది ఉచ్చ్వసించి ఉబ్బుట కలుగును. విషము పక్వాశయమును పొందినపుడు నాల్గవవేగము జనించును. అందు నొప్పి, ఎక్కిళ్ళు, దగ్గు, ప్రేగులరచుపు కల్గుట. 5 వ వేగమందు తల బరువెక్కుట, నోటినుండి తెమడకారుట, శరీరము రంగుమారుట, కీళ్ళయందు పోట్లు, అన్నికోశములందు కలతలను బాధకల్గును. ఆరవ వేగమందుప్రజ్ఞనశించుట, సిద్ధవిరోచనములగుటకల్గును. ఏడవవేగమునందు మెడ, వీపు, నడుము విరిగినట్లుండి శ్వాసబిగియుట కల్గును.

విష నాశనయత్నములు

శ్లో. శాద్వలంటంకణా తుత్థం కట్ఫలంరజనీచా
నరమూత్రేణసంపిష్టకైకైకంలేపసాపహం.

తా. గరిక, వెలిగారము, మైలతుత్తము, కట్ఫలము, పసుపు వస ఇందేదైన నొకటినారి మనుష్యమూత్రములో త్రాగించిన విషము హరించును.

శ్లో. నీలసర్పస్యపుచ్ఛం తుకృకలాసస్యపుచ్ఛకం
క్రమేణవేష్టితం కృత్వా ముద్రికాం కాంచధారయేత్
తయాస్పృష్టజలం పీత్వా స్థావరం జంగమం జయేత్.

తా. నల్లత్రాచుయొక్కయు ఊసరవల్లియొక్కయు తోకల నెండించిన దానిని రాగిలోపెట్టి ఉంగరముగచేసి యుంగరముచే స్పృశించిన జలము పానముచేసిన స్థావర జంగమ విషములు హరించును.

శ్లో. శిరీబ్రహ్మకంగ్రాహ్యం రేవత్యాం బంధకాన్వితం
తద్ఘృష్టం మర్దితంగాత్రే సర్వాంగే విషనాశనం.

తా. రేవతీనక్షత్రమునందు దిరిశెన బదనికనుతీసి చందనముతో కూడ అరుగదీసి శరీరమునకు పూసిన విషము హరించును.

శ్లో. వరాహగోధాలకులశశకకృకలాసపిత్తకం
శ్వేతాయాగిరికర్ణ్యాశ్చఫలంమూలంచ పేషయేత్
పానేసర్వవిషంహంతిమృతాపిస్తోపిజీవతి.

తా. అడవిపంది, ఉడుము, ముంగిస, చెవులపిల్లి, కోడి వీని చేదుకట్లు తెల్లదింతెనవేరుకాయలచూర్ణి పానముజేసిన సర్వవిషములు హరించును మృతునివలె పడినవాడుకూడ లేచును.

37 దూషీవిషమునకు.

శ్లో. మృతంసూతం మృతంస్వర్ణం శుద్ధలోహం సమాక్షికం
త్రయాణాంగంధకం తుల్యంసర్వంకన్యాద్రవైర్దినం
తచ్చూర్ణమాసమేకంతుససితామాద్రసంయుతం
దూషీవిషం యోగజంచ నశ్యత్యేవనసంశయః.

తా. పెట్టుమందునకు రసభస్మము, సువర్ణభస్మము, లోహభస్మము, హేమాక్షికభస్మము యివి ఒక్కొక్కభాగము గంధకము మూడుభాగములు కలబందరసముతో మర్దించి ఆరినతరువాత పంచదార తేనె అనుపానముతో సేవించిన దూషీవిషము, పెట్టుమందు హరించి వీనివలన కలిగినరోగములు నివర్తించును.

శ్లో. పుత్రజీవఫలాస్థిమజ్జా నిమ్బమూత్రేణ గవాం పయైః
పీత్వా దూషివిషం హన్త్యగ్రం ఘోరం [illegible] థా.

తా. పుత్రజీవిఫలములలోని గుంజును ఒక నిష్క మొత్తు ఆవు పాలతో కలపి త్రాగిన దూషీవిషమును ఘోరవిషమును హరించును.

శ్లో. సమూలపత్రాం సర్పాక్షీం పిష్ట్వాపి జీర్ణ [illegible] కేః
ఆలోడ్యపానతో హంతి విషం కృత్రిమజం [illegible]

తా. సర్పాక్షి సమూలముగాని [illegible] నీళ్లతో త్రాగిన కృత్రిమవిషము హరించును.

33 జంగమ విషలక్షణము

శ్లో. మూషికాశ్శుక్రవిషాః లూతాశ్చ లాలావిషాః [illegible]
పురీషముఖసందంశశంఖశుక్రకా [illegible] విషాః.

తా. ఎలుకలు, శుక్రము విషముగాగలవి, పుర్గోసఅను పురుగు నోరు, మూత్రము మలము, కాటు, గోళ్ళు శుక్రము ఆవర్తము విషముగాగలవి.

శ్లో. వృశ్చికవిశ్వంభర రాజీవమత్స్యోచ్చిటింగాః
సముద్రవృశ్చికాశ్చాలవిషాః.

తా. తేలు విశ్వంభరము అనగా కరిచే తేలు రాజీవమత్స్యము ఉచ్చటింగము, సముద్రపు తేలుతోక యందు విషముగలవిగనుండును.

శ్లో. చిత్రశిరఃసరావకుర్ది శతదారుకారిమేదక శారికా
ముఖాముఖసందంశవిశర్ధిత మూత్రపురీషవిషాః
మక్షీకాకణభజలాయుకాముఖసందంశవిషాః.

తా. చిత్రరసము, సరావము, కుర్ది, శతధారుకము, అరిమేదకము, శారికాముఖము, ఇవి కాటు, మలము, మూత్రము, అపానవాయువు విషముగలవి, తేనెటీగలు, కందిరీగలు, జలగలు, కాటువిషముగలవి.

శ్లో. విషహాస్థిసర్పకంటక పవటీమత్స్యాస్థిచేత్య
స్థివిషాణి శకుచీమత్స్య వక్తరాజివరకీమత్స్యాశ్చ పిత్తవిషాః

తా. విషమువలన [illegible] ఎముక, పాముఎముక, వరటి యను చేపఎముక, [illegible], తేరలి యనుచేప, రక్త రాజి వరటి యను చేప [illegible].

శ్లో. సూక్ష్మదంతు [illegible] కీనాక వలభి
కార్శ్య [illegible]

తా. సూక్ష్మ [illegible], వరటి, శతపది, (జెఱ్ఱి) పూకముకలభి [illegible] (పిల్లి) ముల్లునండ కాటునందు విష [illegible]

శ్లో. కీటరసర్పదేహా [illegible] స్త్రనస్తా
ముఖసంద శవిషేష్వేవ [illegible]

తా. చచ్చిన [illegible] సర్పములయొక్క దేహములు, [illegible] విష [illegible] ఇంకా చెప్పబడనివి నోటితో కరచిన [illegible]

[illegible]

శ్లో. శుక్రవత్సర్వసర్పాణాం విషం సర్వశరీరగం
క్రుద్ధానామేతిచాంగేభ్యః శుక్రం [illegible] దివ
తేషాం బడిశవద్దంష్ట్రాస్తాసు సజ్జతిచాంగతం
అనుద్వృత్తావిమం తస్మాన్న ముంచంతిభోగినః.

తా. అన్ని పాములకు విషముశుక్రమువలెనే శరీరమందంతటను వ్యాపించియుండును. సంభోగమువలన శుక్రము గళితమగు నటుల కోపము వచ్చినప్పుడు విషము శరీరమునుండి కొడలి గేలమువలె వంకరగనున్న కోరలనుండి విషము గ్రక్కుచుండును. కనుకనే కోపములేనపుడు పాములు విషము విడువవు.

శ్లో. యస్మాదత్యర్థముష్ణంచ తీక్ష్ణంచ పఠితంవిషం
అంతః సర్వవిషేషూక్తః పరిషేకః సుశీతలః

తా. ఏ కారణముచే విషము అత్యంతవిషముగ తీక్ష్ణము ఉష్ణము అని వివరింపబడినదో [illegible] విషములందు శీతజలాది శీతపరిషేకము చెప్పబడినది.

౪. కీటక విషములు.

శ్లో. మందం కీటేషు నాత్యుష్ణం [illegible] వాతకఫోల్బణం
అ[illegible] కీటవిషేనాస్మిన్ [illegible] ప్రతిషిధ్యతే
కీటైర్దష్టాన్ [illegible] బహువాత కేత్

తా. కీటకముల విషము మందమైనదగుటచే విశేషము ఉష్ణము లేకుండుటచే వాతకఫములు కలిగియుండును. గనుక కీటకవిషములందు స్వేదకర్మ నాచరింపవచ్చును. [illegible] తీవ్రవిషములుండు కీటకములచే బాధనొందునపుడు సర్పవిష చికిత్సల నాచరింపవలెను.

[illegible] విశేషము.

శ్లో. స్వభావ దేశత్వే[illegible] [illegible] యోర్విషం
వ్యాప్యసావయనాంతే [illegible] దష్టయోః
తాల్వాదివిషాస్వాత [illegible] ఖాదేన్మృతమాత్రయోః
యథావిషం సర్పగో[illegible] తేఽపివా
అతశ్చాస్య న[illegible] వసభక్ష్యం మృతమాత్రయోః
ముహూర్తాత్ [illegible] ప్రహారాదంశవర్జితం

తా. విషము పూయబడిన బాణము ఆయుధముచే కొట్టబడిన జంతువునకు గాయమునందు విషముండును. అటులనే పాముకరచినను గాయముకలిగి శరీర [illegible] ముహూర్తకాలములో వ్యాపించి చంపునట్లే చపలతవలన [illegible] మాంసభక్షణమువలన వాడా జంతుశరీరమందుగల [illegible] రోగములుగలవాడగును లేక మృతినైనం బొందును. [illegible] విషక్తాయుధహతజంతుమాంసమునుతిన నభిలాషగలవాడు [illegible] ఆదెబ్బవద్ద మాంసమును శరీరమునుండి వేరుచేసి తక్కిన మాంసమును తీసికొనవలయును,

42 విషము త్రాగినవాని లక్షణములు.

శ్లో. సవాతం గృహధూమాభం పురీషం యోఽతిసార్యతే
అధ్మానోఽత్యర్థముష్ణాసో ప్రవివర్ణః సాదపీడితః
ఉచ్ఛ్వాసోత్యర్థవేపశ్చ విషపీతం తమాదిశేత్

తా. ఎవడు గాలితోకూడ గృహధూమమువంటి రంగుకలిగి రేచనములగునో శరీరము రంగు మారునో కడుపుబ్బరము కలుగునో బలహీనుడై బాధపడునో నరములు గుంజుచుండునో వాడువిషము త్రాగి చావనున్నాడని తెలియవలెను.

శ్లో. నచాస్య హృదయం వహ్నిర్విషజుష్టం దహత్యపి
తద్ధిస్థానం చేతనాయాః స్వభావాద్వ్యాప్యతిష్టతి

తా. హృదయము చైతన్యమునకు స్థానముగనుక విషం తన స్వభావముచే చైతన్యస్థానము నాశ్రయించును. గనుక విషముతినిన వానివిషపూరితమగు హృదయము అగ్నిదహించదు అనగా కాలదు అని తెలియవలెను.

౪౩. విషువతగిన సర్పదష్టులు.

శ్లో. అశ్వత్థ దేవాయతనశ్మశానవల్మీకసంధ్యాసచతుష్పథేషు
యామ్యేఽపి ప్రేతపవర్జనీయా
ఋక్షేనరామర్మసు యేచదష్టాః
దర్వీకరాణాం విషమాశుఘాతిసర్వాధిచోష్ణే ద్విగుణీభవంతి
అజీర్ణపిత్తాతపపీడితేషు బాలప్రమేహవ్యథగర్భిణీషు
వృద్ధాతురక్షీణబుభుక్షితేషు రూక్షేషుభీరువ్యథదుర్దినేషు
శస్త్రక్షతేయస్యనరక్తమస్తిరా
జ్యోలతాభిశ్చనసంభవంతి
శీతాభిరద్భిశ్చనరోమహర్షః విషాభిభూతం పరివర్జయేత్తం
జిహ్వాసితాయస్యలి కేశశాతోనాసానభంగశ్చసకంఠభంగః
కృష్ణస్సరక్తః శ్వయధుశ్చదంశే హన్వోఃస్థిరత్వంసనసవర్జనీయః

పరీక్షా నాయుష్యని రేశిపక్త్రాద్రక్తం ప్రసేదూర్ధ్వంమధశ్చ యస్యదం
ష్ట్రానిపాతాః సకలాశ్చ యస్యతా। చాపవైద్యః పరివర్జయేత్తు
ఉన్మత్తమత్యర్థముపద్రుతంవాహీనస్వరంవావ్యథవాలివర్ణం
సారిష్టమత్యర్థమ వేగినంచ్ఛతంకర్మనతత్రకుర్యాత్

తా, రావిచెట్టు, దేవాలయము, శ్మశానము, పుట్టలు, సంధ్యాకాలమున, నాల్గుత్రోవలందు, భరణి, మఖ, నక్షత్రములందు మర్మలయందు సర్పముచే కరువబడినవారు వర్జనీయులు, త్రాచు పాముయొక్క విషము శీఘ్రకాలములో చంపునది, అన్నివిషములును ఉష్ణకాలంబున ద్విగుణంబు కలవగును. అజీర్ణరోగులకు, ఎండదెబ్బ తినినవానికి, బాలురకు, ప్రమేహరోగులకు, గర్భవతులకు, వృద్ధులకు, రోగులకు, చిక్కిపోయినవారికి, ఆకలిగొన్నవారికి, భయపడిన వారికి మునుపట్టినపురుషు విషము రెండింతలగును. ఎవనిశరీరము కోసినరక్తము రాదో బెత్తముతో కొట్టిన దద్దురు తేలదో చన్నీళ్ళను పోసిన గగుర్పాటు గలుగదో అట్టి విషపూరితుని విడువవలెను. ఎవనినాలుక తెల్లబారునో, నలుపుజెందునో వెంట్రుకలు పాయలగునో ముక్కురంధ్రములు వికృతరూప మందునో అంతయు మూర్ఛజెందునో కాటు నలుపెక్కి రక్తము కారుచు వాచియుండునో కదలకుండునో శ్లేష్మము చిక్కబడి వెడలునో ముక్కునుండి రక్తము కారుచుండునో కాటునకు నాల్గుకోరలు దిగియుండునో అట్టివానిని వైద్యుడు విడువవలెను. మతిచెడినను, క్షీణించిన స్వరము గల్గినను, శరీరము రంగు మారినను మరణలక్షణంబులని తెలిసికొనవలెను.

44 ధన్వంతరి ఉవాచ

శ్లో. ధన్వం[illegible] ష్టాసర్వశాస్త్రవిశారదం
పాదయో[illegible]స్రుత పరిపృచ్ఛతి
సర్పస ఖ్యా[illegible]భాగంచ దష్టలక్షణమేవచ
జ్ఞానంచ విషవేగానాం భగవన్ వక్తుమర్హతి.

తా. మహాప్రజ్ఞానంతుడగు సర్వశాస్త్రపారంగతుడగు ధన్వంతరి పాదములాశ్రయించి సుశ్రుతుం డిట్లడుగుచున్నాడు. ఓ భగవంతుడా! సర్పము విభాగముల క్రమము, వాని కాట్ల విషవేగవిజ్ఞాన మనుగ్రహింపు డని ప్రార్థించెను.

శ్లో. తస్యతద్వచనంశ్రుత్వాసాత్రవీద్భిషజాంవరః
అసంఖ్యావాసుకిముఖావిఖ్యాతా స్తక్షకాదయః
మహీధరాశ్చనాగేంద్రాహుతాగ్నిసమతేజసః
యేచాప్యజస్రంగర్జంతివర్షంతిచతపంతిచ
ససాగరాగిరిద్వీపాయైరియంధార్యతేమహీ
క్రుద్ధానిఃశ్వాసదృష్టిభ్యాంయేహన్యురఖిలంజగత్
నమస్తేభ్యోఽస్తినోతేషాంకార్యంకించిచ్చికిత్సితం.

తా. అట్లు ప్రార్థించిన సుశ్రుతినిగని భగవత్స్వరూపుండగు ధన్వంతరి దయాళుడై యిట్లు చెప్పెను. వాసుకి, తక్షకుడు మొదలగు సర్పములుగలవు. వారు భూమిని ధరించువారును అగ్నిహోత్రునివంటి కాంతిగలవారును అయియున్నారు. ఏ సర్పరాజములు సర్వదా గర్జించుచు వర్షించుచు, తపించుచు ఎవరిచే సముద్రములతోడను పర్వతములతోడను కూడియుండు భూమిని ధరించుచుండిరో ఎవరు కోపముగలవారై నిశ్వాసవాయువులచేతను సర్వప్రపంచమును లయ మొనరింప గలరో వారికి చికిత్సవలన ప్రయోజనములేదు. అట్టివారి కొరకు నమస్కారము.

4౦ సర్పసంఖ్యావివరము

శ్లో. యేతుదంష్ట్రావిషాభౌమాయేదంశంతిచమానుషాన్
తేషాంసంఖ్యాంప్రవక్ష్యామియథావదనుపూర్వశః
అశీతిస్త్వేవసర్పాణాంభిద్యతేపంచధాతుసా
దర్వీకరామండలినోరాజిమన్తస్తథైవచ
నిర్విషావైకరంజాస్త్రివిధాశ్చైవపునస్స్మృతాః

దర్వీకరామండలినో రాజిమంతాశ్చపన్నగాః
తేషుదర్వీకరాజ్ఞేయావింశతిఃషట్చపన్నగాః
ద్వావింశతిర్మండలినో రాజిమంతా స్తథాదశ
నిర్విషాద్వాదశజ్ఞేయా వైకరంజాస్త్రయస్తథా
వైకరంజోద్భవాస్సప్తచిత్రామండలి రాజిలాః

తా. ఏవి దంష్ట్రలయందు విషము కలతి జోరి తీవ్రములై మనుష్యులను కరచునో వాని సంఖ్యనుక్రమముగ వచింతును. పాములు ఎనుబది విధంబులు, ఇవి అయిదుజాతులు. అందు పడగలు గలవి త్రాచులు, మచ్చలుగలవి అనగా పొడలుగలవి. చారలుగల కట్ల పాములు తాడిల్లిపాములు విషములేనివి. నీరుకట్టె, దుంపభము మొదలగునవి వైకరంజములు సంకరములైనవి అనియు గలవు. త్రాచులు 26 జాతులు, మచ్చలుగలవి 32 జాతులు. చారలుగలవి 10 జాతులు విషములేనివి 12 జాతులు వైకరంజము 3 జాతులుగలవి. వైకరంజములవలన గలిగినవి 7 చిత్రములు, మండలవంతములు, రాజిలములు అని సర్పభేదములు గలవు.

46 పాము కరచుటకు కారణములు.

శ్లో. పదాభిమృష్టాదుష్టావాకృద్ధాగ్రాసార్థినోపివా
తేదశంతిమహాక్రోధాత్ తర్థ్రతివిషముచ్యతే,

తా. కాలుచేత్రొక్కబడినను, స్వభావముచే దుష్టములై కోపముగ నున్నను, ఆకలిగొన్నను క్రోధముతో కరచును. అనిమూడు కారణములు చెప్పబడినవి.

47 విషమెక్కని ప్రదేశములు.

శ్లో. వ్యాధితో ద్విగ్నదష్టానిజ్ఞేయాన్యల్పవిషాణితు
తథాతివృద్ధబాలాభిదష్టమల్పవిషం స్మృతం
సువర్ణదేవబ్రహ్మర్షి యక్షసిద్ధంనిషేవితే
విషమౌషధియుక్తే చదేశేనక్రమతేవిషం.

తా. రోగముగలపాము, బెదరినపాము, ముసలిపాము, మిక్కిలి చిన్నపాము కరచినచో విషము స్వల్పముగ నుండును. గరుత్మంతుడు, దేవఋషులు, బ్రహ్మఋషులు, యక్షులు, సిద్ధులు కాపురముండు ప్రదేశములందు విషహారౌషధంబులు గలచోట్ల పాముకరచినను విషము అల్పవీర్యమగుటచే శరీరమంతటను వ్యాపింపనేరదు.

త్రాచువిష్టకార్యము.

శ్లో. తత్రదర్వీకరవిషేణత్వఙ్నయనఖదశనమూత్రపురీష
దంశకృష్ణత్వంరౌక్ష్యం సిరసోగౌరవం సంధివేదనా
కటిపృష్ఠగ్రీవాదౌర్బల్యంజృంభణం వేపథుఃస్వరా
పసాదాఘుర్ఘురకోజడతాశుష్కోద్గారః కాసశ్వాసౌహిక్కా
వాయోరూర్ధ్వగమనంశూలోద్వేష్టనంతృష్ణాలా
లాస్రావః ఫేనాగమనం స్రోతోవరోధస్తా
స్తాశ్చవాతవేదనాభవంతి

తా. త్రాచుపాము విషముచే చర్మము, నేత్రములు, దంతములు, మలమూత్రములు వీనియందు బాధగలుగుట, కరచినచోట నల్లనగుట, సంధులయందు బాధ, నడుము, వెన్ను, మెడ నిలువకుండుట, ఒడలు విరచుకొనుట, ఆవలింతలు, వణుకు, కంఠధ్వని తగ్గుట, గొంతుకలో గురగురలాడుట, శరీరము మొద్దుబారి కెలివినశించుట, తేనుపులు, దగ్గు, ఒగర్పు, ఎక్కిళ్ళు, ఎగఊపిరి, శూల, కాలుచేతులు వంకర్లుపోవుట, దాహము, నోటచొంగ, నురుగు, స్రోతస్సులు బంధింపబడుట మున్నగు బాధలు కలుగును.

40 పొడజాతుల విషకార్యములు.

శ్లో. మండలివిషేణత్వగాదీనాంపీతత్వంశీతాభిలాషః
పరిధూపనం నాహాస్తష్ణోమదోమూర్ఛాజ్వరఃశోణి
తాగమనమూర్ధ్వామధశ్చమాంసానామవసాతనం

శ్వాయధుర్దంశకోథఃపీతరూపదర్శనమాంశుకోపస్తా
స్తాశ్చపిత్తవేదనాభవంతి.

తా. పాదపాములు కరచిన చర్మము, నేత్రములు, పండ్లు, మలమూత్రములు పచ్చబారుట, చల్లదనమునుకోరుట, అవయవము లన్నింటి యందును తాపముకలుగుట, దప్పి, మత్తుమూర్ఛ, జ్వరము ఊర్ధ్వభాగమునుండి రక్తము వెడలుట, కండరములు కదలుట, వాపు, కరచిన భాగమున కుళ్ళుట, వస్తువులన్నియు పచ్చగ కను పడుట, పైత్యవేదనలు కలుగును.

50 సామాన్య చికిత్సలు

శ్లో. సర్వైరేవాదితః శాఖాదష్టస్య దేహినః
దంశస్యోపరిబధ్నీయాదరిష్టాశ్చతురంగలే
ప్లోతచర్మాంతవల్కానాం మృదునాన్యతమేనచ
నగచ్ఛతివిషం దేహమరిష్టాభిర్నివారితం
దహేద్దంశమథోత్కృత్యయత్ర బంధోనజాయతే
ఆచూషణచ్ఛేదదాహాఃసర్వత్రైవతుపూజితాః
ప్రతిపూర్ణముఖంవస్త్రైర్హితమాచూషణంభవేత్
సదష్టవ్యోఽథవా సర్పోలోష్టోవాపిహితత్క్షణం.

తా. కాళ్ళయందుగాని, చేతులందుగాని, పాముకరచిన మను ష్యుడు మొదలగువారికి వెంటనే కరచినస్థలమునకు నాలుగుఅంగుళ ములపైని తోలుచేగాని, గుడ్డపీలికచేగాని మెత్తని పట్టచేగాని గట్టిగ కట్టవలెను. అట్లు కట్టినందున విషము త్వరగా శరీరమునకు వ్యాపింప నేరదు. అట్లుకట్టుట జరుగనిచో కాటుదగ్గర చీల్చి ఇనుపమేకు కాల్చి ఆకాటుదగ్గర కాల్చవలెను. అచట నొక గొట్టముంచి నోటగుడ్డ అడ్డముపెట్టి గొట్టమునుండి రక్తమును పీల్చవలెను.

ఇట్లు పాముకాటులందు కాల్చుట, ఖండించుట మంచిది. కరచిన పామును పట్టించి బెడ్డను కరిపించవలెను.

51 కామరత్నమునందు

శ్లో. సూతకంగంధకం తుత్థంటంకణం రజనీసమం
దేవదాల్యారసై ర్మర్ద్యం దిననిమ్మంతు భక్షయేత్
కాలశైలాశనిర్నామరసః సర్వవిషాపహః.

తా. పాదరసము, గంధకము, మైలతుత్థము, వెలిగారము, పసుపు సమభాగముగ దేవదాళిరసముతో ఒకదిన మర్దించి యుంచి నిమ్మమెత్తు భక్షించిన సర్వవిషములు హరించును.

52 దత్తాత్రేయ తంత్రమున

శ్లో. సోమరాజీబీజచూర్ణం సకృద్గోమూత్రభావితం
చరాచరవి ఘ్నంతస్మృత సంజీవనాభిదం
కటుతుంచ్యుర్భవం మూలం సకృద్గోమూత్రభావితం
ఛాయాశుష్కంవటీంమూత్రైః పాణిలేపోవిషాపహం
పంచాంగమశ్వగంధాయాః ఛాగీమూత్రేణ పేషయేత్
లేపేపానేనసం దేహూనా నావిషవినాశనం.

తా. బావంచాలచూర్ణము ఒకసారి గోమూత్రముతో భావన చేసి సేవించిన స్థావరజంగమ విషంబులు హరించును; చేదానబవేరు గోమూత్రముతో భావనచేసి నీడనార్చి మూత్రముతో అరుగదీసి చేతులకు రాచిన విషముహరించును. పువ్వులు, కాయలుగలపెన్నేరు చెట్టు సమూలమును ఆడమేకమూత్రముతోనూరి కరచినచోటరాచి లోపలకు యిచ్చిన హరించును.

53 శిరావ్యధ్య చేయకూడనివారు

శ్లో. గర్భిణీబాలవృద్ధానాం శిరావ్యధవివర్జితం
విషార్తానాం యథోద్దిష్టం విధానం శస్య తేమ్పదు.

తా. గర్భిణులకు, వృద్ధులకు, బాలురకు శిరావ్యధకర్మలు చేయరాదు. విషమునకు చెప్పిన అవపీడాంజనాది తీక్ష్ణకర్మలు వదలి మృదువుగనుండు సామాన్యచికిత్సలం జేయవలెను.

54 క్రిమిజంతు విషనిదానము

శ్లో. అనేకవిషజీవానాంచూర్ణం ముఖవిషైర్యుతం
మిశ్రితంనఖదంతైశ్చలోహాద్యం చూర్ణసంచయం
కృత్రిమంతువిషంఖ్యాతం పక్షమాసాద్విబాధతే
ఆలస్యం కురుతేజాడ్యం కాసశ్వాసబలక్షయం
రక్తస్రావోజ్వరశ్శోభాపీతచక్షుశ్చలక్షణం.

తా. సర్పములు మొదలుగాగల విషజంతువులయొక్క గోళ్లు కోరలు, లోహములు మొదలగువాని భస్మములు మానవులు భుజించు అన్నాదులందు గలపి యిచ్చు అనేకరీతుల విషములను ప్రయోగించు వానిని కృత్రిమవిషంబులసంబడును. ఇవి క్రమముగా పక్షము, మాసముదినంబుల లో శరీరమందలి రక్తమునుజెరచి విషమువ్యాపించి బాధించును. వానిలక్షణములను వచించెదను. ఆలస్యము, రోగము, దగ్గు, ఉబ్బసము, బలహీనము, రక్తస్రావము, జ్వరము, వాపు, నేత్రములు పసుపువర్ణము జెందుట మున్నగు లక్షణములు శరీరమునందు వ్యాపించును.

55 కృత్రిమవిషములకు చికిత్సలు

శ్లో. మృతంస్వర్ణం శుద్ధసూతం శుద్ధ వై హేమమాక్షికం
త్రయాణాం గంధకం తుల్యం మర్ద్యం కన్యాద్రవైర్దినం
తచ్ఛుష్కం ససితక్షౌద్రం మాషైకం లేహయేత్సదా
వహ్నిమూలం శృతంక్షీరై రనుస్యాద్గరనాశనం.

తా. సువర్ణభస్మము, శుద్ధిచేసినరసము, శుద్ధిచేసిన హేమమాక్షికములు, యీమూడు సమభాగములు లేసి యీమూటికిని సమము శుద్ధిచేసిన గంధమునుకలిపి కలబందరసముతో ఒకరోజుమర్దించినీడను ఎండించి మినపగింజంత మాత్రలుచేసి అందొకమాత్రను పంచదార,

తేనె అనుపానముతో పుచ్చుకొన్న వెంబడినే ఆవుపాలతో చిత్రమూల రసమునుపోసి కాచి త్రాగిన కృత్రిమవిషములు నివర్తించును.

శ్లో. శటీపుష్కరమూలంచ పాచ్యంపారావ పిత్తకం
తత్పిబేచ్ఛీతలం పానేగర శృష్ణాజ్య రాపహం.

తా. కచ్చూరములు, పుష్కరమూలము, తెల్లపావురపుట్టి చేదుకట్టు సమభాగములుగ చూర్ణించి చల్లని నీళ్ళతో సేవించిన కృత్రిమవిషమువలన గలిగిన జ్వరము, దాహము నివర్తించును.

శ్లో. వృషభూనింబ పత్రాణి పటోలంచ పలం పలం
తోయేచాష్ట గుణేక్వాథం పాదశేషం సమాహరేత్
క్వాథతుల్యం ఘృతంగవ్యం ఘృతాక్షమథ యాంరసం
ఘృతశేషం పచేత్సర్వం పానాద్విషహరం ఘృతం.

తా. అడ్డసరము, నేలవేము, చేదుపొట్లతీగ ఆకులు వీనిని దినుసునకు పలిమెడుచొప్పున స్వీకరించి దంచి ఇరువదినాలుగు పలముల నీళ్ళనుబోసి నాల్గవభాగము మిగులునట్లు కషాయముకాచి దానికి సమము ఆవునెయ్యి. ఆ నేతికి సమానము కరక్కాయల రము గలిపి తైలపక్వముగ వండిర ఇక్తరీతిని సేవించినవిషదోషముహరించును.

శ్లో. సమూలపత్రాం సర్పాక్షీం జలేన క్వథితాంపిబేత్
నరమూత్రైశ్చవా పిష్టాం పిబేత్సర్వ గరాపహం.

తా. సర్పాక్షి సమూలమును రోటిలోవేసి దంచి యుదకము పోసి కషాయముకాచి యుక్తముగ సేవించినను, సర్పాక్షినినరమూత్రముతో నూరి త్రాగినను సర్వవిషములు హరించును.

శ్లో. వ్యాఘ్రోథోరజనీ కుష్ఠం పిష్ట్వాజ్యం గృహధూమకం
తండులీయకే మూలేన కర్షంగర హరంపి బేత్.

తా. మ్రోయాడలు, పసుపు, చంగల్వకోష్టు, కదుధూపము చిర్రివేరు, వీనిని సమానముగనూరి కర్షప్రమాణము నేతిలో గలిపి సేవించిన విషదోషములు హరించును.

56 ప్రభావతీ వటుకములు.

శ్లో. హారిద్రానింబపత్రాణి పిప్పలీమరిచానిచ
విళంగం భద్రముస్తాచ జీరకం విశ్వభేషజం
చిత్రకంసైంధం కుష్ఠం విషం పాఠాహరీతకీ
ఏతాని సమభాగానిహ్యజా మూత్రేణ పేషయేత్
చణప్రమాణ వటికాశ్ఛాయా శుష్కాశ్చకారయేత్
ఏకాముష్ణోదకై పీతాविషూచిం చవ్యపోహతి
లూతవిస్ఫోటభేదంచ గోమూత్రేణవిలేపయేత్
అష్టాత్రకేణసేవేత సర్పదష్టవిషంహరేత్
మహారక్తప్రవాహేతు శ్రీగంధేనసమంపిబేత్
అర్కక్షీరయుతం తేష్యం వృశ్చికాదివిషంహరేత్
హంతిపుష్పంచపటలం రంభాకందారసాన్వితం
కాకమాచీరసైః పీత్వాతి ః గాణివినాశయేత్
నీలికారసైర్యుక్తాంగత్వంవినాశయేత్
గుడేనమిశ్రితంభుక్త్వావాతరోగంవినాశయేత్
భృంగరాజరసైః పీత్వాశిరసోదహానుద్భ్రశం
తండులోదకసంమిశ్రం కాసకృచ్ఛ్రంవినాశయేత్
గోమూత్రేణయుతంపీత్వాప్లీహరోగంవినాశయేత్
ఛాగక్షీరసమాయుక్తంవటికాంచాశ్వగంధికాం
పీత్వామండలపర్యంతంరాజయక్ష్మవినాశనం.

తా. మ్రానిపసుపు, వేపాకు, పిప్పలి, మిరియాలు, వాయువిడంగములు, భద్రముస్తలు, జీలకర్ర, శొంఠి. చిత్రమూలం, సైంధవలవణం, చంగల్వకోష్టు, అతివస, చిఱుబొద్ది, కరక్కాయ, వీనిని సమాంశములుగ ఖల్వమందుంచి మేకమూత్రముతో మర్దించి సెనగగింజలంత మాత్రలుజేసి నీడనార్చి అందొకమాత్రను వేడినీళ్ళతో సేవించిన విశూచిరోగమును, ఆవుమూత్రముతో సేవించిన విస్ఫోట-

నేలగుమ్ముడు వేరు గంధమును సేవించిన పేరులేని పాము కాటు విషములుసహానివర్తించును పాపర వేళ్ళరసముగాని ఈశ్వర చెట్టుసమూలరసముగాని చిటివేళ్ళరసముగాని భక్షించిన విషనివారణమగును. కాసరగడ్డను బిళ్ళలుగకోసి జిల్లేడుపాలతో నేడుమార్లు భావనజేసి నీడనార్చి చింతగింజప్రమాణము సేవించిన సర్వవిషములు హరించును.

శ్లో. ఇతిసర్పవిషాదీనాం సర్వస్థానగతేతథా
గోక్షీరై రజనీక్వాథం పిబేత్సర్వవిషాపహం.

తా. ఆవుపాలలోపచ్చిపసపుగలపి కషాయంకాచిత్రాగినసర్వస్థానములజెందిన పాము మొదలగు విషములు నివర్తించును.

శ్లో. గోమూత్రైర్నరమూత్రైర్వా పురాణేఘృతేనవా
హరిద్రాపానమాత్రేణ విషంహంతిచరాచరం.

తా. పచ్చిపసుపుపొడినిగోమూత్రముతోగాని, నరమూత్రముతోగాని, ప్రాతనేతితోగాని భక్షించిన స్థావర, జంగమాది సర్వవిషంబులును హరించును.

శ్లో. అశ్వగంధామేఘునాదో గోమూత్రేమహిసాక్షికం
గృహధూమయుతంలేపో శివకంఠవిషాపహం.

తా. పెన్నేరుగడ్డ, చిట్టివేరు, మహిసాక్షి, గుగ్గిలము, కరుధూపము, వీనినెల్ల నావు మూత్రముతో నూరి లేపనముచేసిన కాలకూట విషములు గూడ నివర్తించును.

శ్లో. పంచాంగమశ్వగంధాయాః భాగమూత్రేపేణమర్యేత్
లేపనాస్నేహనం దేహో గానసావిషనాశనం.

తా. పెన్నేరు సమూలమును మేకమూత్రముతోనూరిమర్దించిన దాసరిపాము కరచిన విషము సందేహము లేకుండ దిగును మరియు అమావాస్య ఆదివారంనాడు భూతాంశపువేరును తెచ్చి దాచి పాముకరచినచో గంధము తీసి అందొక నూనెబొట్టును గలిపి త్రాగిన సర్పవిషములు నివర్తించును.

శ్లో. కర్కాటీమూలలేపేనసర్పదష్టస్సుఖీభవేత్

తా. ఆగాకరవేరును మర్దించిన సర్పవిషములు నివర్తించును.

శ్లో. అలాబుబీజంచకరంజబీజంకోశాతకీబీజశిరీషబీజం

గోమూత్రపిష్టంపరమేతిదష్టం హాంతినానాసర్పవిషాపహారం.

తా. చేదానపుబీతులు కానుగవిత్తులు చేదుబీరవిత్తులు దిరిశెనపువిత్తులు వీనిని సమాంశముగా నావుమూత్రాన నూరి ఆవుపంచితముతోడనే గలిపి సేవించిన అన్ని పాములవిషములు హరించును.

శ్లో. శ్వేతార్కమూలం కుటజస్యమూలం

కోశాతకీహింగువచాసమేతం

అజేనమూత్రేణకటుత్రయంచ

పష్టవిషంహంత్యపికాలకూటమ్.

తా. తెల్లజిల్లేడు వేరు, కొడిశపాలు, చేదుబీరవిత్తులు, యింగువ, వస త్రికటుకములు వీనిని సమాంశములుగ మేకమూత్రముతో నూరి మేకపంచితముతో గలిపి భక్షించిన కాలకూటాది సర్వవిషములు హరించును. మున్నూరు కరకాయలను భక్షణజేసిన సమస్తమైన పాముల విషంబులును. నివర్తించును.

తే. గీ. బద్మభవుడెట్లు కర్కోటు వాసుకునకు
శంఖపాలుని దక్షుని సకలునకును
ఘనపద్మకనంతున కనవరతము
విషహారంబుల నన్నింటి విశదపరచె.

62 అష్టఫణి నిదానాదులు.

ఆదివారమున కరచిన పామును అనంతుడందురు. అదికరచిన చోట దాపలవిషముండును గాన మీాగాలుమీాద అ, అ, అ, అను అక్షరములువ్రాసి 'అనంత హేలి హేలి విజయా విజయాయస్వాహా' అనుమంత్రముతో నభిమంత్రించిన విషముదిగిపోవును. ఈమంత్రముతోడనే ఉప్పును నువ్వులనూనెను మంత్రించి త్రాగించిన ఆదివారము నాడు గరచిన అనంతుడనే పాము విషము దిగిపోవును.

సోమవారమున గరచిన పామును వాసుకియందురు. అది కరచినచోట దాపలవిషముండును. గాన మోకాలికీలుమీద అ,అ,అ, అను అక్షరములు వ్రాసి 'వాసుకి వాసుకి వాసుకి హేలి హేలి విజయాయస్వాహా' అనుమంత్రముతో మోకాలిమీద దిగమంత్రించి 5 కరక్కాయల చూర్ణముతో నేయిగలిపి మంత్రించి త్రాగించిన సోమవారమున గరచిన వాసుకి యను పామువిషము దిగును.

మంగళవారమునాడు కరచెడు పామును తక్షకుడందురు. అది కరచినచోట వెలుపట విషముండును. కావున కంఠమునందు లి, లి, లి, అను అక్షరములను వ్రాసి 'తక్షక తక్షక హేలి హేలి విజయాయస్వాహా దిగుదిగు ఓంగురుప్రసాదం' అనుమంత్రముతో మంత్రించి వేపాకును, రావిచెక్కను నూరి రసముతీసి పై మంత్రించి త్రాగించిన మంగళవారమున గరచిన తక్షకుడనే పామువిషము దిగును.

బుధవారమునాడు గరచిన పామును కర్కోటకుడందురు. అది కరచినచోట దాపలవిషముండును. కావున నాభిస్థానమందు హాః అను యక్షరమును వ్రాసి 'కర్కోటకా హిలిహిలి విజయా విజయాస్వాహా ఓం గురుప్రసాద' అని యభిమంత్రించి ఉప్పునూనెను నీళ్ళతో నూరి మంత్రించి త్రాగించిన బుధవారమునాడు గరచిన కర్కోటకుడను పాము విషము దిగును.

గురువారమునాడు కరచినపాము పద్మకుడనబడును. అది కరచినచోట వెలుపట విషముండును. కావున ఆ అనుబీజాక్షరమును బొమ్మునవ్రాసి 'పద్మాఖ్యా హిలి హిలి విజయాయస్వాహా దిగు దిగు ఓం గురుప్రసాదం' అని బొమ్మునవ్రాసి దిగమంత్రించి పెన్నేరు గడ్డరసమును నభిమంత్రించి త్రాగించిన గురువారమునాడు కరచిన పద్మకుడను పామువిషము దిగిపోవును.

శుక్రవారమున కరచినపామును మహాపద్మకుడనంబడును. అది కరచినచోట దాపల విషముండును. గావ కంఠమున ఆ అనేబీజాక్షర

మును వ్రాసి 'మహాపద్మకా హిలి హిలి విజయస్వాహా' అను మంత్రముతో కంఠమునదగ మంత్రించి ప్రాతచింతపండును నీళ్ళలో గలిపి యభిమంత్రించి త్రాగించిన శుక్రవారమునాడు గరచిన మహాపద్మకుడనే, పామువిషము దిగును.

శనివారమును శంఖపాలకుడందురు. అదికరచినచోట దాపల విషముండును. కావున నేత్రములమీద ఓం అనే బీజాక్షరమును వ్రాసిన 'శంఖపాలశంఖపాల హిలిహిలి విజయాయస్వాహా' అను మంత్రముతో నేత్రములతో అభిమంత్రించి బెల్లము నీళ్ళతో మంత్రించిత్రాగించిన శనివారమునాడు కరచినపాము విషముదిగును. శనివారము ప్రొద్దు కూకగా కరచినపామును సకలుడందురు. అది కరచినచోట దాపల విషముండును. కావున నడితలమీద ఓం అను బీజాక్షరమును వ్రాసి "కురికురి హిరిహిరి విజయా విజయాయస్వాహా" అను మంత్రముతో నడితలమీద మంత్రించి నెయ్యి, అనుపకట్టు, బెల్లము అనువాని నేకముజేసి అభిమంత్రించి త్రాగించిన శనివారమున ప్రొద్దుకూకటిని కరచిన సకలుడను పాము విషముదిగిపోవును. ఇట్లు బ్రహ్మగారుడ మనుశాస్త్రమునందు అష్టఫణినిదానంబులు జెప్పంబడియెను. బీజాక్షరములు వ్రాసినచోటనే మంత్రించవలెను.

63 సర్వపాములకు మంత్రము.

"అద్గోనాగో నాళోచిత్త బారోబోడాతీరో
జాతిజింగిపీఠి కావోసర్పో కాటూలూరేనో
జ్యాణేతో జాతి ఈశ్వర పార్వతిం కరోకోటికోటిఆజ్ఞ

ఊరికి ఉత్తరానవున్న గిరిపర్వతం పర్వతంమీద చెట్టు చెట్టు క్రిందపుట్ట పుట్టలో 300 ముచ్చు తేళ్ళు, 400 నల్ల తేళ్ళు, 500 ఎఱ్ఱ తేళ్ళు, 600 ఆకు తేళ్ళు అందులో ఒక తేలు నిప్పైకుట్టు నీరై దిగు మీఁగురువు నల్లేరు నాగేంద్రుడాన చల్లగదిగు.

64 మహాగారుడమంత్రము.

1 ఓం నమోభగవతే మహాగారుడాయ త్రైలోక్యపరిపూజితాయ శ్రీవిష్ణు వాహనాయ వజ్రనఖాయ వజ్రతుండా వజ్రపతాలంకృత శరీరాయ సర్వశత్రునిబర్హణాయ ఏహి మహాగారుడ దుష్టాన్ నాగాన్ ఛింది ఛింది దుష్టాన్ రాక్షసాన్ ఛింది ఛింది ఆవేశయ ఆవేశయ బద్ధోహం పట్ స్వాహా.

ఈ మంత్రముతో పాము కరచినదను వార్త తెచ్చినవానిచేతనొక చెంబు నిండుగా నీళ్ళు తెప్పించి పైని వ్రాయబడిన మంత్రముచే ముమ్మారు మంత్రించి గుటగుట త్రాగించవలెను. ఇక్కడ యీతడు నీరుత్రాగుసరికి అక్కడ పాముకరచినవానికి విషము దిగిపోయి సుఖముగా నుండును.

65 భైరవీమంత్రము.

2 "ఓం నమోభగవతి స్వచ్ఛందభైరవి కాలకూటవిషం స్ఫోటయ స్ఫోటయ విస్ఫురయ విస్ఫురయ ఖాదయ ఖాదయ అవతారయ అవతారయ నాస్తివిషహాలాహాల విషసంయోగ స్థావర విషఅత్యుగ్రవిషజంగమ విష కాల చంచుయూపర ఇష్టమంత్రః తట ధ్యాయణ ఇధయ ఇధయ ఓంకాలయ మహాకాలయ కాలమర్దదేవి అమృత గర్భదేవి ఓం ఓం ఫట్ ఫట్ స్వాహా"

66 తేలుమంత్రము

3 "ఓం క్షః పట్ స్వాహా" అను మంత్రముచే నేడుసార్లు జలమును అభిమంత్రించి తేలుకుట్టినచోట జల్లవలెను.

4 దిరిసెనపూవుతొడిమ నీటిలోముంచి "హాం హీం మం చం ఓం అను మంత్రముచే అభిమంత్రించి ఆజలమును త్రాగించవలెను.

67 తేలు మంత్రము

శ్లో. యఃకృత్తి కామూలమఖావిశాఖాసార్పాంత కార్ద్రాసుభుజంగదష్టః
నవైన తేయేనసురక్షితోపి ప్రాప్నోతిమృత్యుంభయదంమనుష్యం

తా. కృత్తిక, మూల, మఖ, విశాఖ, ఆశ్లేష, భరణి ఆర్ద్ర నక్షత్రములయందు పాముచే గరువఁ బడినవాడు గరుత్మంతునిచే రక్షింపబడినను మృతిజెందును. (పాము కరచినవానికి నాగముషిణి చెక్క నూరి త్రాగించిన పాము విషము దిగును.)

68 పొడపాములకు

పొడపాములకు తిప్పతీగ వేరు, నాగమల్లె వేరు, ఊడుగ వేరు, పుట్టపొదరు వేరు, వస్త్రఘూలితపు వేరు, నీలి వేరు, తీగముషిణి వేరు, మిరియాలు వీనిని సమానభాగాలుగా నీళ్ళతోనూరి కుంకుడుగింజలంత మాత్రను రేపుమాపు ఒక్కొక్కమాత్ర వేడినీళ్ళతో సేవించిన పొడ పాముల విషము నివర్తించును. పత్యం వేడినీళ్ళన్నమును తినవలెను.

69 వాపునకు చికిత్స

జిల్లేడాకునుగాని, మారేడాకును గాని నూరి కలితో నుడికించి మూడేసికట్లు గట్టి తరువాత దిరిసెనపాకు పుట్టపొదరాకు, జిల్లేడాకు అను వాని రసములతో మిరియపు పొడిని గలిపి వాపులపై మర్దించిన పాముకాటువలన గలిగిన వాపులు హరించును.

70 గాయములకు చికిత్స.

జెముడు వేరు, పుట్టపొదవేరు, జిల్లేడు వేరు, నాగమల్లివేరు, తీగ ముషిణివేరు, పరిమ వేరు, ముషిణిచిగుళ్ళు, వీనిని సమానముగా తీసి మెత్తగానూరి ముద్దగానూరి చిట్టాముదముతో గలిపి లేహ్యపాకముగ నుడికించి అందు మిరియాలు చెంగల్వకోష్టు, కవిరి అనివానిచూర్ణము 8 భాగములును గుగ్గిలపుచూర్ణము 3 భాగములు గలిపి మర్దించి వేయవలెను.

71 ఉల్లిపామునకు చికిత్స

తిప్పతీగ, నాగముషిణివేరు, మారేడు వేరు, యిందుప వేరు, సెరిజ వేరు, దిరిశెనపు వేరు, తెల్లజిల్లేడు వేరు, మిరియాలు, వీనినిసమాంశము

లుగా నీళ్ళతో నూరి ఇందుపకాయంత మాత్రలుజేసి యందొక మాత్రను సేవించిన ఉల్లిపాము నివర్తించును. పత్యము చప్పిడి.

72 విషము కక్కుటకు

కుంకుడు వేరునునూరి కుంకుడుగింజలంత సేవించిన విషముకక్కుదురు.

73 అసాధ్య వెఱ్ఱికుక్క కాటు.

శ్లో. శ్వాదయోభిహితా వ్యాలా వాతపిత్త ప్రకోపనః
అంతంకరోతి దష్టస్తు తేషాం చేష్టాంరుతనరః
బహుశః ప్రతికుర్వాణో నచిరాన్మ్రియతేచనః

తా. వెర్రికుక్కమున్నగు హింసాకర జంతువిషములచే వాతపిత్త ప్రకోపములు జనించును. కరువబడినవాడు వానిచేష్టలను ధ్వనిని చేయును. ఆచేష్టలధ్వనులను మిక్కుటముగా చేయువాడు శీఘ్రగతిని యమలోకంబున కేగును.

74 పిచ్చికుక్క విషములకు.

శ్లో. పలలంతిలతైలంచ రూపికాయాః పయోగుడః
నిహంతి విషమాలర్కం మేఘబృందమివానిలః.

తా. మాంసము, నువ్వులనూనె. తెల్లజిల్లేడుపాలు, బెల్లము సమానముగా కలిపి భక్షించిన పిచ్చికుక్కవిషము మేఘములచే ఆవరింపఁబడిన ఆకాశము గాలివలన నెట్లు పటాపంచలగునో అవిధముగా హరించును.

శ్లో. విస్రావ్యదంశం తైర్దష్టే సర్పిషా పరిదాహితం
ప్రదిహ్యాదగదై సర్పిః పురాణం వాపిపాయయేత్
అర్కక్షీరయుతం చాస్యదద్యాచ్ఛిర్ష విరేచనం
శ్వేతాంపునర్ణ వాంచాస్యదద్యాధుత్తూర కాయుతాం.

తా. పిచ్చికుక్క నక్క కరువబడిన స్థానమున నేతితో కాల్చి రక్తమును స్రవింపజేసి విషహరౌషధములచే పూయవలెను.

ప్రాతనేతిని ప్రాగించివలెను. జిల్లేడుపాలతోకూడిన వస్త్రములను చేయవలెను. తెల్లగలిజేరు నల్లమెత్తవేళ్ళు కలిపి లోపలకిచ్చేది.

76 విషజంతు కారిష్టములు.

శ్లో. యేః చాపిభ లేద్దుష్టస్తస్య చేష్టారుతంసరః
బహుళః ప్రతికుర్వాణః క్రియాహీనో వినశ్యతి
దంష్ట్రిణాయేనదష్టస్యత ద్రూపంయదిపశ్యతి
అప్సువాయదివాదర్శేరిష్టంతస్యవినిర్దిశేత్
త్రస్యత్యకస్మాదోభీక్ష్ణంశ్రుత్వాష్ట్వాపివాజలం
జలత్రాసంతువిద్యాత్తంరిష్టంతదపికీర్తితం
అదష్టోవాజలత్రాసినకథంచనసిధ్యతి
ప్రసుప్తోత్థోత్థితోవాపిస్వస్థిస్త్రస్తోనసిధ్యతి.

తా. ఎవడు ఏజంతువువలన కరువబడునో ఆజంతువుయొక్క చేష్టలు, కూతలు, అనేకపర్యాయములు చేయుచు తనశరీరవ్యాపారములను గుర్తెరుంగకుండునో వాడు మృతిజెందును. అద్దమందుగాని, నీటియందుగాని తన్నుకరచిన జంతురూపమును గాంచునో వాడును జీవింపడు. ఎవడు ఎల్లప్పుడును నీళ్ళపేరును చెప్పినను, చూచినను బెదురుచుండునో అట్టిరోగమునుజలత్రాసమని చెప్పెదరు. అట్టివ్యాధి గలిగినవాడు జీవింపడు. నిద్రయందును, మెలకువయందును, తనకు నీటిభయము గలవాడగునో వాడుజీవింపడు. తంత్రాంతరమందు.

శ్లో. అదష్టస్యాపిజంతోర్హి జలత్రాసోభవేద్యది
తస్యారిష్టంహిభిషజో బృవతేవిషచింతకాః.

తా. విషజంతువులచే బాధనొందకున్నను జలత్రాసము కలిగినవాడు జీవింపడని విషచికిత్సాకారులు వచించిరి. అట్లుకలుగుటకు హేతువులను గూడ వచించిరి.

శ్లో. బుద్ధిస్థానంయదాశ్లేష్మా కేవలంప్రతిపద్యతే
తదాబుద్ధానిరుద్ధాయాం శ్లేష్మణాధిష్ఠితోనరః.

జాగ్రస్స్వప్నేపిచాత్మానంమజ్జన్తమివమన్యతే
సపివేత్రస్యతిత దాజలత్రాసంతుతంవిదుః
శ్లేష్మఘ్నంతత్రకర్తవ్యంశోధనసంశమనానిచ
ఆహారశ్చవిధాసేవ్యయావత్సప్రకృతింభజేత్

తా. శ్లేష్మము ప్రకోపించి బుద్ధిస్థానమును పొందినచో బుద్ధి శ్లేష్మముచే నిరోధింపబడి శ్లేష్మాధిష్టితుడైన మానవుడు మేల్కొని నవుడును నిద్రయందును, తాను నీటిలో మునిగిపోవుచున్నట్లు తలంచుకొని భయమొందును. దీనినే జలత్రాసమందురు. అట్టిరోగికి సంశోధన క్రియలచే శ్లేష్మహరాది క్రియలొనర్చు సంశమనాదుల నొనర్చి శ్లేష్మము ప్రకృతి నొందువరకును సేవింప జేయవలెను.

76 విషహరాంజనము.

త్రికటుకచూర్ణమును గోమయ స్వరసముచేకలిపి కంటియందు కలికము వేసిన విషము హరించును.

77 సర్పదష్టముచే జీవించనివారు.

శ్లో. దర్పణేసలిలేవాపిఆత్మచ్ఛాయాంనపశ్యతి
సయాతినిధనంజంతుః కాలదష్టంతమాదిశేత్
అష్టమ్యాంచనవమ్యాంచకృష్ణపక్షేచతుర్దశీ
నాగపంచమిదష్టానాంజీవితస్యచసంశయః
ఆర్ద్రాశ్లేషామఘాభరణీకృత్తికాసువిశేతః
విశాఖాయాంత్రిపూర్వాసుమూలస్వాతీశతాత్మకే
సర్పదష్టానజీవంతివిషంపీతంచయైస్తథా
శంఖనేత్రభృవోర్మధ్యేవస్త్యాంచవృషణోత్తరే
కక్షేస్కంధేచహృన్మధ్యేతాలుకేచిబుకేగుదే
ఏషుద్వాదశమర్మేషుదష్టోశస్త్రేణహాహతః
నజీవతినరోలోకేయదిరక్షతిమృత్యుః

తా. అద్దమందు, నీటియందున తననీడ తనకు కనుపడక యున్నచో వాడు మృతినొందును. అష్టమి, నవమి, కృష్ణపక్ష చతుర్దశి, నాగపంచమి, ఆర్ద్ర, ఆశ్లేష, మఖ, భరణి, కృత్తిక, విశాఖ, పునర్వసు, పుష్యమి, పుబ్బ, మూల, స్వాతి, శతభిషం. వీనియందు పాముకరచినను విషము తిన్నను వారు బ్రతుకరు. జంఘుములు, నేత్రములు, కనుబొమ్మలనడుమను, పొత్తికడుపు, వృషణములు, చంకలు, భుజములు, హృదయ మధ్యము, దవడలు, గడ్డము, అను 12 మర్మములను పాము కరచిన జీవింపడని తెలియ పలెను.

78 ఎలుక విషచికిత్సలు

శ్లో. శిలాతాళక కుష్ఠంచ భావ్యం నిర్గుండి జద్రవైః
పానం మూషక దష్టానాం దంత తీవ్రవిషం హరేత్.

తా. శుద్ధిచేసిన శిలాజిత్తు, శుద్ధిచేసిన తాళకము, చంగల్వ కోష్టు, వీనిని వావిలాకు రసముతోనూరి భావనజేసి త్రాగించిన ఎలుక విషము త్వరితముగ హరించును.

శ్లో. చించాఫల సమాయుక్తం గృహధూపం షలార్ధకం
పురాణాజ్యేన సప్తాహం లిహేదాఖు విషం హరేత్.

తా. చింతగింజలు, కరుధూపము, ఇవి రెండు తులములన్నర యెత్తు ప్రాత నేతితో కలిపి సేవించిన ఎలుక కాటు నివర్తించును.

శ్లో. శిరీష కుసుమంతక్త్రర్వత్యానాభయుతంపిబేత్
విషం మూషక దష్టానాం శమనూప్నోతి తత్క్షణాత్.

తా. దిరిశనపువ్వు, శుద్ధిచేసిన నాభిని వీనిని చల్లతోనూరి త్రాగిన ఎలుకకాటు తక్షణము నివర్తించును. మఱియు వెంట్రుకలను త్రాడుగా పేని ముడివేసి జిల్లేడుపాలలో 7 సార్లు తడిపి చుంచెలుక కరచినచోట గాల్చి దానిపై జిల్లేడుచక్క పొడినిఅద్దిన చుంచెలుక విషము హరించును.

జాగ్రస్సుప్తోపిచాత్మానంమజ్జన్తమివమన్యతే
సవివేత్రస్యతితదాజలత్రాసంతుతంవిదుః
శ్లేష్మఘ్నంతత్రకర్తవ్యంశోధసంశమనానిచ
ఆహారశ్చవిధాసేకయావత్సప్రకృతింభజేత్

తా. శ్లేష్మము ప్రకోపించి బుద్ధిస్థానమును పొందినచో బుద్ధి శ్లేష్మముచే నిరోధింపబడి శ్లేష్మాధిష్ఠితుడైన మానవుడు మేల్కొని నపుడును నిద్రయందును, తాను నీటిలో మునిగిపోవుచున్నట్లు తలంచుకొని భయమొందును. దీనినే జలత్రాసమందురు. అట్టిరోగికి సంశోధన క్రియలచే శ్లేష్మహరాది క్రియలొనర్చు సంశమనాదుల నొనర్చి శ్లేష్మము ప్రకృతి నొందువరకును సేవింపజేయవలెను.

76 విషహరాంజనము.

త్రికటుకచూర్ణమును గోమయ స్వరసముచేకలిపి కంటియందు కలికము వేసిన విషము హరించును.

77 సర్పదష్టముచే జీవించనివారు.

శ్లో. దర్పణేసలిలేవాపిఆత్మచ్ఛాయాంనపశ్యతి
సయాతినిధనంజంతః కాలదష్టంతమాదిశేత్
అష్టమ్యాంచనవమ్యాంచకృష్ణపక్షేచతుర్దశీ
నాగపంచమిదష్టానాంజీవితస్యచసంశయః
ఆర్ద్రాశ్లేషామఘాభరణికృత్తికాసువిశేతః
విశాఖాయాంత్రిపూర్వాసుమూలస్వాతీశతాత్మకే
సర్పదష్టానజీవంతివిషంపీతంచయైస్తథా
శంఖనేత్రభ్రువోర్మధ్యేవస్త్యాంచవృషణోత్తరే
కక్షేస్కంధేచహృన్మధ్యేతాలుకేచిబుకేగుదే
ఏషుద్వాదశమర్మేషుదష్టోశస్త్రేణపాహతః
నజీవతినరోలోకేయదిరక్షతిమృత్యుః

తా. అద్దమందు, నీటియందున తననీడ తనకు కనుపడక యున్నచో వాడు మృతినొందును. అష్టమి, నవమి, కృష్ణపక్ష చతుర్దశి, నాగపంచమి, ఆర్ద్ర, ఆశ్లేష, మఖ, భరణి, కృత్తిక, విశాఖ, పునర్వసు, పుష్యమి, పుబ్బ, మూల, స్వాతి, శతభిషం. వీనియందు పాముకరచినను విషము తిన్నను వారు బ్రతుకరు. జంఘములు, నేత్రములు, కనుబొమ్మలనడుమను, పొత్తికడుపు, వృషణములు, చంకలు, భుజములు, హృదయ మధ్యము, దవడలు, గడ్డము, అను 12 మర్మములను పాము కరచిన జీవింపడని తెలియ వలెను.

78 ఎలుక విషచికిత్సలు

శ్లో. శిలాతాళక కుష్ఠంచ భావ్యం నిర్గుండి జద్రవైః
పానం మూషక దష్టానాం దంత తీవ్రవిషం హరేత్.

తా. శుద్ధిచేసిన శిలాజిత్తు, శుద్ధిచేసిన తాళకము, చంగల్వ కోష్టు, వీనిని వావిలాకు రసముతోనూరి భావనజేసి త్రాగించిన ఎలుక విషము త్వరితముగ హరించును.

శ్లో. చించాఫల సమాయుక్తం గృహధూమం పలార్ధకం
పురాణాజ్యేన సప్తాహం లిహేదాఖు విషం హరేత్.

తా. చింతగింజలు, కరుధూపము, ఇవి రెండు తులములన్నర యెత్తు ప్రాతనేతితో కలిపి సేవించిన ఎలుక కాటు నివర్తించును.

శ్లో. శిరీష కుసుమంతక్త్రిర్వత్యనాభయుతంపిబేత్
విషం మూషక దష్టానాం శమనూపోష్ణతి తత్క్షణాత్.

తా. దిరిశనపువ్వు. శుద్ధిచేసిన నాభిని వీనిని చల్లతోనూరి త్రాగిన ఎలుకకాటు తక్షణము నివర్తించును. మఱియు వెంట్రుకలను త్రాడుగా పేని ముడివేసి జిల్లేడుపాలలో 7 సార్లు తడిపి చుంచెలుక కరచినచోట గాల్చి దానిపై జిల్లేడుచక్క పొడినిఅద్దిన చుంచెలుక విషము హరించును.

శ్లో. తోయైర్వానాగరం నస్యం పిబేద్వా మృత సైంధవం
అర్క దుత్తూర మూలంవా జలపానే విషాపహం,

తా. శొంఠిని నీళ్ళతో నూరి నస్యము జేసినను, లేక శుద్ధిచేసిన నాభిని సైంధలవణముతో నూరి త్రాగించినను విషము హరించును.

79 తేలు విషచికిత్స

శ్లో. కాకజంఘీయ మూలంచా ప్యార నాళేన పేషయేత్
పానాద్వా లేపనాచ్చైవ విషం వృశ్చికజం హరేత్.

తా. వెలమసంధివేరు కడుగుతో నూరి త్రాగినను లేక దాని గంధము తీసి కరచినచోట పట్టించి మర్దించినను తేలువిషము నివర్తించును. మఱియు తంగేడు చిగుళ్ళరసము త్రాగిన తేలుగరచుట వలన గలిగిన రక్తవాంతి హరించును.

శ్లో. శిరీషర మేఘనాదంచ నవనీతసమన్వితం
భల్లాతకం విషం హంతి లేత నేనక్షణాద్ధ్రువం

తా. దిరిశనము, చిర్రి, జీడి, వీనిని సమానముగ తూచి నూరి ఆవువెన్నలో గలిపి లేపనము చేసిన విషము నిశ్చయముగ తృటి కాలంలో హరించును.

80 కుక్కకాటు చికిత్సలు

శ్లో. గుడతైలార్కదుగ్ధస్య లేపశ్వానవిషంహరేత్
పిష్ట్వాపామార్గమూలంతుకర్షైకంమధునాలిహేత్
శ్వానదష్టవిషంహంతి లేపాత్కుక్కుటవిష్టయా

తా. చెరకుబెల్లము, తిలతైలము, జిల్లేడుపాలను మిళితము జేసినను, కర్షమెత్తు ఉత్తరేణు వేళ్ళనునూరి తేనెతో భక్షించినను లేక కరచినచోట కోడిరెట్టను మర్దించినను వెఱ్ఱికుక్క (నక్క) వాని విషము హరించును. (గొడ్డుకాకరగడ్డను 40 దినములు తగు మోతాదును భక్షించినను, లేక, మంగ, కోడతరము వీనిరసములో మూడు నూనెబొట్లు విడిచి 40 దినములు సేవించినను వెఱ్ఱికుక్క నక్క వాని విషము హరించును.)

శ్లో. నింబకుటజబీజానిచందనాంబుజ కేసరం
క్షీరైః పిష్టంనిహంత్యాసు శ్వానశూర్గాలజం విషం

తా. వేపవిత్తులు, కొడిశవిత్తులు, చందనము, తామరగరులు వీనిని పాలతోనూరి త్రాగిన కుక్కకాటు (నక్కకాటు) పిల్లికాటు శీఘ్రముగ హరించును. (ఒక తులము వెంట్రుకలును మంగలములో వేసి మసిజేసి దానితో నూనెకలిపి త్రాగినను లేక శరీరమునకు కాక రాకు పసరుబూసికొని స్నానము జేసినను వెర్రికుక్క నక్కవిషము హరించును. కుక్క, నక్క విషములయందొక సంవత్సరమువరకు చప్పిడివంటకము సేవించుటయేగాక స్త్రీసంగమము, అవాలు, మామిడికాయ మున్నగు వానిని విడువవలెను.

81 అష్టాదశ మూషికాదులు

శ్లో. పూర్వముక్తాః శుక్రవిషామూషికాయేసమాసతః
నామలక్షణభేషజ్యైరష్టాదశనిబోధతాన్
లాలనఃపుత్రకః కృష్ణోహంసిరశ్చిక్కిర స్తథా
చూఛూందరోఽలసశ్చైవకషాయదశనోఽపిచ
కులింగశ్చాజితశ్చైవచపలఃకపిల స్తథా
కికిలోఽరుణసంజ్ఞశ్చ మహాకృష్ణ స్తథోందురుః
శ్వేతేనమహాతాసార్థం కపిలేనాఖునాతథా
మూషికశ్చకపోతాభ స్తథైవాష్టాదశస్మృతాః

తా. తొల్లి శుక్రవిషములని చెప్పఁబడిన మూషికములు 18 విధములు, లాలనము, పుత్రకము, కృష్ణము, హంసిరము, చిక్కిరము చూఛూందరము, అలసనము, కషాయదశనము, కులింగము, అజితము, చపలము, కపిలము, కోకిలము, అరుణము, మహాకృష్ణము, మహాశ్వేతము, మహాకపిలము, కపోతము అని ఎలుకలు పదునెనిమిది విధములైనవి. వాని దష్టలక్షణములు, ఔషధచికిత్సలు వివరింపబడును.

82 విషస్థానకార్యము

శ్లో. శుక్రం పతవియత్రైషాం శుక్రవృష్టైఃస్పృశంతివా
సఖదంతాదిభి స్తస్మిన్గా। తేర క్తంప్రదుష్యతి
జాయన్తే గ్రంధయఃశోఫాఃకర్ణి కామండలానిచ
పిడకో పచయశ్చోగ్రావిసర్పాఃకిటిభానిచ
పర్వభేదోరుజ స్త్రీవ్రాజ్వరోమూర్ఛాచదారుణా
దౌర్బల్యమరుచిఃశ్వాసోవమథుర్లోమహర్షణం
దష్టరూపం సమాసో క్తం ఏతచ్చ వ్యాసతోశృణు
లాలాస్రానోలాలనేనహిం కాచర్దిశ్చజాయతే
తండులీయకకల్కంతులిహ్యా త్తత్రసమాక్షికం.

తా. వీని శుక్రము ఎక్కడపడునో లేక శుక్రముతో కూడిన గోళ్ళచేగాని దంతములచేగాని ఏభాగమున కరచునో లేక బరకునో ఆ ప్రదేశమునుండి రక్తము దూషితమై, కంతులు, వాపు, తామర పూవు మధ్యనుండు కాయలవంటి గడ్డలు, గుండ్రని దద్దుర్లు, గుంపు గుంపుగ నుండు కురుపులు తీవ్రమగు విసర్పికిటిభము, కీళ్ళ నొప్పులు, మిక్కిలి బాధ, జ్వరము, మూర్ఛ, బలహీనము, అరుచి, ఒగర్పు, వాంతి, గగుర్పాటు ఇవి ఎలుక విషమువలన కలుగు సామాన్యలక్షణములు లాలనమను ఎలుక కరచిన చొంగకారుట, ఎక్కిళ్ళు, వాంతులు కల్గును. దీనికి చిర్రివేళ్ళ కల్కము తేనెతో సేవించిన హరించును.

శ్లో. పుత్రకేణాంగ సాదశ్చ పాండువర్ణశ్చ జాయతే
చీయతేగ్రంధిభిశ్చాంగమా ఖుశాబకసన్నిభైః
శిరీషేంగుదకల్కంతు విహ్యా త్తత్ర సమాక్షికం.

తా. పుత్రకమను ఎలుకముట్టిన శరీరముయొక్క బలము తగ్గుట తెల్లబారుట, ఎలుకకూనలవంటి గ్రంధులు లేచుటయు సంభవించును. దీనికి దిరిశెన, గారలపంచాగ కల్కమును తేనెతోకలిపి సేవించిన పుత్రకవిషము హరించును.

శ్లో. కృష్ణే వాన్పృక్ఛర్ది యుతిసర్ది నేషు విశేషతః
శిరీష ఫలకుష్ఠం తు పిబేన్మాంశుక భస్మనా.

తా. కృష్ణమనుమూషికము కరచినచో రక్తము వాంతి యగును. ఈ రక్తవాంతి మబ్బురోజులందు ముఖ్యముగ వెడలును. దీనికి దిరిశెన కాయ చంగల్వకోష్టు చూర్ణము చేసి మోదుగబూడిద కలిపి నీటి అనుపానముతో సేవించవలెను.

శ్లో. హంసి రేణాన్న విద్వేషో జృంభాలోమాంచ హర్షణః
పిబేదారగ్వధాదింతు సువాంత స్తత్ర మానవః

తా. హంసిరమను ఎలుక కరచిన అన్న ద్వేషము, ఆవలింతలు గగుర్పాటు, ఉలికిపాటు కలుగును. బాగుగా వాంతి చేసికొని తరువాత ఆరగ్వదాధిగణ కషాయము సేవించవలెను.

శ్లో. చిక్కిరేణ శిరోదుఃఖం శోషోహిక్కాపమ స్తథా
జాలినీ మదనాంకోఠ కషాయై ర్వమేత్తతం

తా. చిక్కిరమను ఎలుక కరచిన శిరోరోగము వాపు ఎక్కిళ్ళు వాంతి కలుగును. చేదుబీర, మంగకాయ, ఊడుగ చెక్కలచే వాంతి చేయించవలెను.

శ్లో. భుభూన్దరేణ తృట్ఛర్ది జ్వరో దౌర్బల్యమేవచ
గ్రీవా స్తంభః పృష్ఠశోఘో గంధాజ్ఞానం విశూచికా
చవ్యం హారీతకీశుంఠీ విడంగం పిప్పలీ మధు
శ్వేతక బీజంతూరంచ బృహత్యాశ్చాత్ర దాపయేత్.

తా. భుభూరదరమను ఎలుక కంచిన దప్పి, వాంతి, జ్వరము, దుర్బలత్వము, మెడతిరుగకుండుట, పృష్ఠభాగమున వాపు, వాసన తెలియకుండుట, విశూచి కలుగుట మున్నగునవి కలుగును. చవ్యము, కరక్కాయ, శొంఠి, వాయువిడంగములు, పిప్పళ్ళు, తేనె, తెల్ల తామర గింజలు, నేలములగ తూరము సేవించవలెను.

నిఃక్వాథస్యచైషాం కాథస్య చతుర్థాంశః పునర్భవేత్
త్రివృత్తిలామృతా వక్రం సర్వగంధాసం సృత్తికా
కపిత్థదాడి మత్వక్సు పిష్టాని తుదాపయేత్
తత్సర్వమేకశః కృత్వాశనై మృద్వగ్ని నాపచేత్
పఞ్చానామరుణా దీనాం విషమే తత్వాపోహతి
కాకాదనీజాక మాచీ స్వరసేష్వథవాకృతం.

టీ. పెరుగు, పాలు, నెయ్యి వీనిని ఒక్కొక్క ప్రస్థము గానుగ, రేల, శొంఠి, నేలములగ, శాలపర్ణి, మయ్యాకుపొన్న వీనిని రెండేసి ఫలములు, అధకము నీటిలో కషాయము పెట్టి నాల్గవవంతు మిగులునట్లుకాచి పై నెయ్యి మొయిగాలనందులో కలిపి తెగడ, నువ్వులు, తిప్పతీగ, గ్రంధి, తగరము, ఈశ్వరి వేరు, నల్లమన్ను, వెలగచెక్క, దానిమ్మచెక్క, ఇవి ఘృతమునకు నాల్గవవంతు కల్కము చేసి కలిపి వండవలెను. మందాగ్నిచే యిట్లు వండిన ఘృతమును అరుణము మొదలగు నైదింటి ఎలుకల విషమును హరించును. నల్లదొండ, కాసరస్వ రసములతో వండినఘృతమైనను యీచెప్ప బడిన ఐదు ఎలుకల విషములున్ను హరించును.

83 సిరావ్యధన మనవిధి

శ్లో. శిరాశ్చస్రావయేత్ప్రాజ్ఞః కుర్యాత్సంశోధనానిచ
సర్వేషాంచవిధిః కార్యోమూషికాణం విషేష్వయం.
దగ్ధ్వావిస్రావయెద్దంశం ప్రచ్ఛితంచప్రలేవయేత్
శిరీషరజనీకుష్ఠ కుంకుమైరమృతాయుతైః
చర్ధనంజాలిని క్వాదైఃశుకాఖ్యాంకోశయోరపి
శుకాఖ్యాకోశవత్యోశ్చ మూలమదనపిపచ
దేవదారిఫలంచైవ దధ్నాపీత్వావిమంవమేత్
ఫలంవచాదేవదాలీ కుష్ఠంగోమూత్రపేషితం
పూర్వకల్పేనయోజ్యాఃస్యుఃసర్వోందురువిషచ్ఛిది

తా. అన్ని జాతుల ఎలుకలవిషము నకు శిరావ్యధ చేసి రక్తమును కార్చి నస్యాదిసంశోధనములను చేయవలెను. కరచిన చోట కాల్చి రక్తమును స్రవింప జేయవలెను. గాయమును ప్రచ్ఛన్నము చేసి దిరిశన చెక్క, పసుపు, చంగల్వకోష్టు, ... పున్నా, తిప్పతీగ నూరి పూయవలెను. చేదుబీర కాయ కషాయముగాని, ... కషాయము చేగాని ఊడుగ వేరు కషాయము చేగాని, ... వేరు కషాయము వలనగాని, చేదుబీర వేళ్లు, ముంగ కాయ కషాయమునగాని, వమనము చేయింపవలెను. మరియు దేవదారుపంచు, పెరుగు కలిపి త్రాగించినమైనను విషము కక్కింపవలెను, దేవదారుపంచు, వస, చేదుబీర కాయ, చంగల్వకోష్టు గోమూత్రమున నూరి పెరుగుతో కలిపి అన్ని ఎలుకల విషమునందునను త్రాగవలెను.

84 విరేచనవిధి

శ్లో. విరేచనేత్రివృచ్ఛ్యామా త్రిఫలావల్కా ఇష్యతే

తా. తెల్ల తెగడ, దంతి, త్రిఫలముల పెచ్చులు ఉపయోగింపవలెను.

శ్లో. శిరోవిరేచనేసారః శిరీషఫలమేవచ

తా. దిరిశనపు కాయ చూర్ణము నస్యము చేయవలెను.

86. అంజనము.

శ్లో. కటుత్రయాద్యశ్చహితో గోమయస్వరసోఽంజనే

తా. కటుత్రయము గోమయస్వరసమున కలిపి కలికము వేయవలెను.

శ్లో. కపిత్థగోమయరసః సక్షౌద్రో లేహఇష్యతే

రసాంజనహరిద్రేంద్రయవకట్వీషు వాకృతం

కల్కంసాతివిషం ప్రాతర్లిహ్యాచ్ఛక్షౌద్రసంయుతం

తా. వెలగ చెక్క రసముగాని, గోమయరసముగాని, తేనెతో అవలేహము చేసి సేవించవలెను. రసాంజనము, పసుపు, కొడిశగింజలు కటుకరోహిణి, వీనిచే చేయబడిన అవలేహము తినవలెను. లేక

పై వానిని అతివిషముతో కూడ కల్కము చేసి ఉదయకాలమున తేనెతో సేవింపవలెను.

87 ఘృతము.

శ్లో. తండులీయకమూలేషుసర్పింసిద్ధంగిబేన్నరః
ఆస్ఫోతమూలసిద్ధం వాపంచ కాపిత్థమేనవా.

తా. తెల్లజిల్లేడు వేరుకల్కము కషాయమున తయారుచేసి నదానిచేగాని, కపిత్థపంచాంగకల్క కషాయములతో చేసినట్టి దానిచేగాని ఘృతమును పానము చేయవలెను.

88 మూషిక విష ప్రకోప కాలము.

శ్లో. మూషికాణాం విషంప్రాయః కుప్యత్యభ్రేషునిర్హ్రతం
తత్రాప్యేవిధిః కార్యోయశ్చదూషీవిషాపహః.

తా. శోధనాదులచే పోగొట్టబడియు మిగిలియున్న ఎలుక విషము వర్షకాలమున ప్రకోపించును. ఆసమయమున పైన చెప్పిన విధిని చేయనగును. మరియు దూషీవిషహర చికిత్సలం జేయనగును.

89 వ్రణకర్ణిక చికిత్స.

శ్లో. స్థిరాణాంరుజతాంవాపివ్రణానాంకర్ణి కాభిషక్
పాటయిత్వాయథాదోషంవ్రణవచ్చాపిశోధయేత్

తా. స్థిరమగు బాధగలిగిన కర్ణిక ఎలుక కరచిన కలిగియుండును. అట్టిదానిని వైద్యశ్రేష్ఠుడు చీల్చి వ్రణదోషము ననుసరించి వ్రణచికిత్సా విధులప్రకారము సంశోధనము చేయనగును.

90. చతుష్పాత్తులకు వెర్రెత్తుటకు కారణము.

శ్లో. శృంగాలశ్వతరక్ష్వృక్షవ్యాఘ్రాదీనాంయదానిలః
శ్లేష్మప్రదుష్టోముష్ణాతిసంజ్ఞానహాశ్రితః
తదాప్రస్రస్తలాంగూలహనుస్కంధోఽతిలాలవాన్
అత్యర్థబధిరోఽన్ధశ్చసోఽన్యోన్యమభిధావతి

తేనోన్మత్తేనదష్టస్య దంష్ట్రిణా నఖేనవా
సుప్తతాజాయతే దంశః కృష్ణశ్ఛశ్రవత్యసృక్
దిగ్ధవిద్ధస్యలింగేన ప్రాయశ శ్చోపలక్షితః

తా. నక్క, కుక్క, శిఖంగి, ఎలుగుబంటి, పులి మున్నగు వానికి ఎల్లప్పుడును వాతము, శ్లేష్మదూషితంబై సంజ్ఞానవహనాదులందు నివసించి సంజ్ఞలను హరించుచుండునో అపుడవి తోకలు వ్రేలాడుచు, భుజములు దిగజారుచు, దవడలు కలుగి మిగుల చొంగలు గ్రక్కుచు కండ్లుకనబడక చెవులు వినబడక యుండుటచే నవి ఒక దానిపై నొకటి పరుగిడుచుండును. వానిచర్య ఉన్మత్తములైనందున విషముగల కోరలుగల వగుటచే కరువబడిన కాటుగలచోటు మొద్దుబారినల్లనిరక్తము విశేషముగ నుండియుండును. అందువలన వానిగుణములే విషమెక్కిన వానికిని గలిగియుండును. అందుచే వెర్రి యెత్తుటకు కారణము.

91 వెర్రికుక్కకరచినవాని కరిష్టములు

శ్లో. యేన చాపిభ వేద్దష్టస్తస్య చేష్టారుతంనరః
బహుశః ప్రతికుర్వాణః క్రియాహీనో వినశ్యతి
దంష్ట్రిణాయేనదష్టస్యతద్రూపంయదిపశ్యతి
అప్సువాయదివాదర్శేరిష్టంతస్యవినిర్దిశేత్
త్రసత్యకస్మాద్యో ఒభీక్ష్ణం దృష్ట్వాస్పృష్ట్వాపివాజలం
జలత్రాసంతువిద్యాత్తంరిష్టంతదపికీర్తితం
అదష్టోవాజలత్రాసీనకథంచనసిధ్యతి
ప్రసుప్తోఽథోత్థితోవాపిస్వస్థస్త్రస్తోనసిధ్యతి.

తా. ఎవడు ఏజంతువుచే కరువబడునో ఆ జంతువుయొక్క చేష్టలు కూతలు అనేకపర్యాయములు చేయుచు తన శరీరవ్యాపారములను మరచువాడై నశించును. అద్దమందుగాని, నీటియందుగాని తనను కరచిన జంతువుయొక్క రూపమును చూచినచో వాడు జీవింపడు. ఎవడు సదా నీటిపేరువిన్నను నీరుచూచినను బెదరు

చుండునో అట్టిరోగమునకు సదా జలత్రాసమందురు. జలత్రాసరోగి జీవింపడు. యేజంతువు కరువకపోయినను త్రాసముకలవాడుజీవింపడు. నిద్రలోగాని, మేల్కొనిగాని తనకు నీటియందు భయము గలిగిన వాడును జీవింపడు.

92 తంత్రాంతరమందు

శ్లో. అదష్టస్యాపిజంతోర్హి జలత్రాసోభవేద్యతి
తస్యరిష్టంహిభిషజోబ్రువతేవిషచింతకాః.

తా. విషజంతువులచే కరువబడకుండినను జలత్రాసము కలిగినచో వాడుజీవింపడని వైద్యవేత్తలగు చికిత్సాధికారులు వచించిరి.

శ్లో. బుద్ధి స్థానం యదా శ్లేష్మా కేవలంపతి పద్యతే
తదా బుద్ధౌ నిరుద్ధాయాం శ్లేష్మణాధిష్ఠతోనరః
జాగ్రస్సుప్తో పిచాత్మానం మజ్జన్తమివ మన్యతే
సలి వేత్రస్యతి తదాజలత్రాసం తుతం విదుః
శ్లేష్మఘ్నం తత్రకర్తవ్యం శోధసంశమ నానిచ
ఆహారశ్చ విధానేన యావత్ప్రకృతిం భజేత్.

తా. ఒక శ్లేష్మము ప్రకోపించి బుద్ధిస్థానమును పొందినచో బుద్ధి శ్లేష్మముచే నిరోధింప బడగా శ్లేష్మాధిష్ఠితుండై మానవుడు మేల్కొనినపుడు నిద్రయందును తాను నీటిలో మునిగిపోవుచున్నట్లు తలంచి భయమందుచుండును. దీనినే జలత్రాసమందురు అట్టి రోగికి శ్లేష్మహరంబగు సంశోధన, సంశమన క్రియలను చేసి శ్లేష్మహరాది పదార్థములను సేవింపజేయుచు శ్లేష్మహరాహారమును ప్రకృతి నొందువరకును ఇవ్వవలెను.

93 పిచ్చికుక్క కాటులకు

శ్లో. విస్రావ్య దశతైర్ర్తిప్తై సర్పిషా పరిదాహితం
ప్రదిహ్యాదగదైః సర్పిఃపురాణం వాపి పాయయేత్
అర్కక్షీరయుతం చాస్యదద్యాచ్ఛీఘ్ర విరేచనం
శ్వేతాంపునర్నవాంచాస్య దద్యాద్ధుత్తూరకాయుతాం

తా. పై చెప్పిన వానిచే రచిన చోటునందు నేతితో కాల్చిన రక్తమునుతీసి విషహరౌషధము లను పూయవలెను. ప్రాత నెయ్యి త్రాగించవలెను. జిల్లేడుపాలతో కూడిన నస్యము చేయవలెను. తెల్లగలిజేరు, ఉమ్మెత్త వేళ్ళు కల్పి లోపలికిచ్చేది, పిచ్చికుక్క నక్క మున్నగు దుష్టజంతు కాటులయొక్క విషములు హరించును.

94 పిచ్చికుక్క విషమునకు

శ్లో. పలలం తిలతైలంచ రూపికాయాః పయోగుడః
నిహంతి విషమూలర్కం మేఘ బృందమివానిలః

తా. మాంసము; నువ్వు నూనె, జిల్లేడు పాలు, బెల్లము, కలిపి తిన్నచో పిచ్చికుక్కవిషము మేఘములు గాలిచే విడిపోయినట్లు విషము పటాపంచలై పోవును.

శ్లో. మూలస్య శరపుంఖాయాః కర్షంధత్తూరకార్థకం
తండులోదక మాదాయ పేషయిత్వాను లైస్సహ
ఉన్మత్తకస్య పత్రైః స్తుసంవేష్ట్యా పూపకం పచేత్
ఖాదే దౌషధ కాలేతు విదలర్క విదూషితః
కరోత్యన్యా న్వికారాంస్తుత స్మిన్జిర్యతి చౌషధే
వికారాఃశిశియాప్యాగృహేవారివర్జితే
తతఃశాన్తవికారస్తుస్నాత్వాచైవాపరేఽహని
శాలిషష్టికయోర్భక్తంక్షీరోష్ణేనభోజయేత్
దినత్రయేపంచమేవావిధిరేషోఽర్ధమాత్రయా
కర్తవ్యోభిషజాపస్యమూలార్కవిషనాశనః
కుప్యేత్స్వయంవిషంయస్యసజీవతిమానవః
తస్మాత్ప్రకోపయేదాశుస్వయంయావన్నకుప్యతి.

తా. వెంపలివేరు, 1 కర్షము, ఉమ్మెత్తవేరు 1/2 కర్షము, బియ్యముకలిపి కడుగుతోనూరిఆపిండిముద్దకు ఉమ్మెత్తాకులుచుట్టి నిప్పులలో కాల్చవలెను. పిచ్చికుక్క విషముగలవాడు ఔషధము సేవించు

నపు డాపిట్టురొట్టెను తినవలెను, అదిజీర్ణమగు సమయమున రోగికి వికారము లెత్తును. సీయలేని చల్లని ప్రదేశమందు రోగివికారములు శాంతించువరకును ఉంచవలెను, ఆవికారము తగ్గినవెంటనేస్నానము చేయించి రెండవదినమున, శాలిధాన్యముగాని, షష్టికధాన్యముగాని దంపినబియ్యమును అన్నముగావండి వెచ్చని ఆవుపాలతో భుజింప జేయవలెను. ఇట్లు 3, 5, దినములుగాని చేయవలెను. ఇందులో సగము ప్రమాణము మాత్రమే మూలికలతో చేయబడు అపూపము (అనగాపిట్టురొట్టె) చేసి పెట్టవలెను. ఇట్లాచరించిన వెర్రికుక్క విషము నివర్తించును. ఇట్లు విషమును ప్రకోపింపజేసి చికిత్సనండ వలెను. అట్లుచేయకున్నచో దానియంత లావిషము ప్రకోపించినచో ప్రాణములదీయునుగనుక విషము ప్రకోపింపకుండగనే ప్రకోపించు నట్లుచేసి చికిత్స జేయవలెను.

శ్లో. బీజరత్నౌధీగర్భైః కుంభైః శీతాంబుపూరితైః
స్నాపయేత్తంనదీతీరేసమంత్రైర్వాచతుష్పదే॥

తా॥ మరియు వానిని చన్నీళ్ళభాండములందు బీజములు, రత్నములు, ఓషధులువేసి నదీతీరమునందుగాని, నాల్గుత్రోవలుగలి యుచోట విషసార మంత్రములచే స్నానము చేయవలెను.

95 బలివిధానము

శ్లో. బలించివేద్యత్రాపిపిణ్యాకపలలంధధి
మాల్యానిచవిచిత్రాణిమాంసంపక్వామకంయథా
అలకాధిపతేయక్షసారమేయగణాధిప
అలర్కజుష్టమేతన్మేనిర్విషంకురుమాచిరతో।

తా. నదీతీరమందుగాని, చతుష్పథమందుగాని, తెలగపిండి మానెకలిపిన నువ్వులముద్ద, పెరుగు, చిత్రమగు, పుష్పమాలికలు వండినమాంసము, పచ్చిమాంసము "అలకాధిపతేయక్ష" అను మంత్ర ముచే బలిపెట్టి ఓఅలకాపట్టణమునకు అధిపతియగుయక్షుడా కుక్కల

సమూహమున కధిపతి, వెర్రికుక్క విసహూగల సినిని శీఘ్రముగ విషరహితునిగా జేయుము.

శ్లో. దద్యాత్సంశోధనంతీవ్ర మేవం స్నాతస్య దేహినః
అశుద్ధస్యసురుడేఽపివ్రణేకుప్యతిశద్విషం॥

తా. పరిశుద్ధాత్ముడు కాని వానికి పుండు మాన్పినను విషము ప్రకోపించుచుండును గనుక నైవిధముగ స్నానము చేయుంచిన వెను వాత అతీవమగు సంశోధనముచే శోధింపవలెను.

96 వెర్రికుక్క ధ్వను లెట్లు కలుగును?

శ్లో. శ్వాదయోఽభిహితా వ్యాలా వాతపిత్తప్రకోపిణాః
అతఃకరోతిదష్టస్తు తేషాంరుతంనరః
బహుశఃప్రతికుర్వాణో నచిరాన్మ్రియతేచరః

తా. వెర్రికుక్క మున్నగు హింసకరమగు జంతువుల విషము వాతపిత్త ప్రకోపముంగలవి గనుక వానిచే బాధనొందినవాడు వాని చేష్టలను, కూతలను చేయును; ఆచేష్టలను, కూతలను విశేషముగ, చేయువాడు శీఘ్రకాలములో మృతిజెందును.

శ్లో. నఖదంతక్షతంవాలై ర్యత్కృతంతద్విమర్దయేత్
సించేత్తైలేనకోష్ణేన తేహితాతప్రకోపజాః

తా. ఘాతకజంతువుల గోళ్లువలనగాని, దంతములవలనగాని పీడింపబడిన గాయములకు వెచ్చనినూనెచే తడిపి మర్దించవలెను; వాతమును పెంచునవగుటచే అట్లుచేయవలెను.

97 కల్యాణఘృతము

విడంగత్రిఫలాదన్తీభద్రదారుహరేణవః
తాలీసపత్రమంజిష్టా కేశరోత్పలపద్మకం
దాడిమంమాలతీపుష్పంరజన్యౌశారివేస్థిరే
పియంగుస్తగరంకుష్ఠం బృహత్యౌచైలవాలుకం
సచందనగవాక్షీభిర్ఘృతైస్సిద్ధంవిషాపహం

సర్పిఃకల్యాణకంచైతద్గ్రహాపస్మారనాశనం
పాండ్వామయగరశ్వాసమన్దాగ్నిజ్వరకాసనుత్.
శోషిణాంస్వల్పశుక్రాణాంవన్ధ్యానాంచప్రశస్యతే.

